RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :260 బుధవారం , జనవరి 14, 2026, పేజీలు -20 వెల :5/-



## కుంభమేళాకు మించి
# సమ్మక్క-సారలమ్మ జాతర

### రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
### సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
### మేడారం జాతర ఏర్పాట్లపై మంత్రులు
### అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను -మిగతా2లో




## 18న మేడారంలో
# కేబినేట్ భేటీ

### 19న మేడారం పనులకు సీఎం ప్రారంభోత్సవాలు
### 19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారందీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా మేడారంలో క్యాబినెట్ భేటీ 2



## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు
26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం
నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు



2

## అవగాహన సభలు చాలునా...?
# డ్రగ్స్ పై చర్యలు ఎప్పుడూ....?

### చెప్పడమేన...? చేసి చూపించేదెప్పుడూ...?

జగిత్యాల జిల్లా,తెలంగాణ పత్రిక బ్యూరో (తెలంగాణ పత్రిక) జనవరి 13

జగిత్యాల జిల్లాలో మాదకద్రవ్యాల ముప్పు పెరుగుతున్న వేళ, అవగాహన కార్యక్రమాలకే పరిమితమవుతున్న పోలీసు చర్యలపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఒకవైపు అవగాహన సభలు,సమావేశాలు,ర్యాలీలు నిర్వహిస్తూ ఫొటోలకే పరిమితమవుతుండగా, మరోవైపు డ్రగ్స్ సరఫరా,వినియోగంపై క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు కనిపించడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. పాఠశాలలు,కళాశాలల్లో అవగాహన అవసరమేనన్న అభిప్రాయం ఉన్నప్పటికీ, అదే సమయంలో అక్రమ డ్రగ్స్ వ్యాపారం కొనసాగుతూనే ఉందన్న వాస్తవం ఆందోళన కలిగిస్తోంది.కొన్ని ప్రాంతాల్లో యువత బహిరంగంగానే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నా, సరఫరా చేసే వ్యక్తులపై దాడులు,పెద్ద ఎత్తున కేసులు,శిక్షలు మాత్రం అరుదుగా కనిపిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి.అవగాహన తర్వాత ఏమైంది? ఎన్ని కేసులు నమోదు అయ్యాయి?




ఎంతమంది సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు? డ్రగ్స్ మూలాలపై ఎలాంటి నిఘా ఉంది? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అవగాహన కార్యక్రమాలు కేవలం ఫైల్స్‌లో, పోస్టర్లలోనే ఉండిపోతున్నాయా? లేక నిజంగా ఫలితాలు కనిపిస్తున్నాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మాదకద్రవ్యాలపై పోరాటం ఉపన్యాసాలతో ముగిసిపోకూడదని, సరఫరా, గొలుసును పూర్తిగా ఛేదించే కఠిన చర్యలు తీసుకుంటేనే యువత భవిష్యత్తు సురక్షితమవుతుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.ఇక మాటలు కాదు-చర్యలే కావాలి అన్న డిమాండ్ జగిత్యాల జిల్లాలో ఊపందుకుంటోంది.

## కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు




బిఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు...రాదు
కెసిఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. 2



## జనగామ జిల్లాలను రద్దు చేస్తే
# అగ్నిగుండమే

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి హెచ్చరిక

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే జిల్లా అగ్నిగుండం అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జనగామలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాలను -మిగతా2లో

## వైద్యారోగ్య శాఖలో త్వరలో
# ఖళీల భర్తీ

-జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడి
-ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభిస్తామన్న దామోదర



తెలంగాణ పత్రిక ప్రతినిధి: నిరుద్యోగులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. వైద్యారోగ్య శాఖలో త్వరలోనే మరిన్నీ జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని చెప్పారు.-2లో

## దుబ్బాకలో
# కాంగ్రెస్ జోష్



మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతాం: వివేక్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గతంకంటే దుబ్బాకలో కాంగ్రెస్ జోష్ కనిపిస్తోంది..ఆ ప్రాంతంలో మెజార్టీ సర్పంచులను కాంగ్రెస్ గెలుచుకుంది.. అదే జోష్ లో మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధించి దుబ్బాకలో కాంగ్రెస్ జెండా 2





## సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు
రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు
నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. -మిగతా2లో



## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్
# వేదికగా కైట్ ఫెస్టివల్

దాదాపు 19 దేశాల నుంచి కైట్ ఫ్లయర్స్ హాజరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: కనువిందు చేసే కైట్లు, నోరూరించే స్వీట్లతో.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్ మంగళవారం 2

## వీధి కుక్కల బాధ్యత
# రాష్ట్రాలదే

ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు



ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే

తెలంగాణ పత్రిక ప్రతినిధి: వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం -మిగతా2లో

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు
# బిల్లులు విడుదల

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టిన తర్వాత వివిధ కారణాల వల్ల ఆగిపోయిన ఎల్-3 కేటగిరీ లబ్ధిదారుల బిల్లులను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతం తెలిపారు. కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకున్న అనంతరం అర్హులైన సుమారు 1,072 మంది లబ్ధిదారులకు రూ.12.17 కోట్ల బిల్లులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వరంగల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ బిల్లుల చెల్లింపు అంశాన్ని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలిచ్చారు.



## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

-మొదటిపేజీ **తరువాయి:** ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## వైద్యారోగ్య శాఖలో త్వరలో ఖళీల భర్తీ

-మొదటిపేజీ **తరువాయి:** మంగళవారం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని చెప్పారు. హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని.. ఎలక్ట్రికల్ వర్క్స్ కొన్ని పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు కూడా చివరి దశలో ఉందన్నారు. ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయిందని తెలిపారు. మాది ప్రచార ఆర్భాటం ఉండదని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మా ఆరాటమని పేర్కొన్నారు. అన్నిరకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. వెయ్యి బెడ్ల ఈ హాస్పిటల్‌లో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుందని.. ఇక్కడే అవసరమైన రీసెర్చ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడే అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్నిరకాల అవయవమార్పిడి సర్జరీలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తెస్తున్నామన్నారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండదని తెలిపారు.

## దుబ్బాకలో కాంగ్రెస్ జోష్

-మొదటిపేజీ **తరువాయి:** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గతంకంటే దుబ్బాకలో కాంగ్రెస్ జోష్ కనిపిస్తోంది..ఆ ప్రాంతంలో మెజార్టీ సర్పంచులను కాంగ్రెస్ గెలుచుకుంది.. అదే జోష్ లో మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధించి దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వంలో దుబ్బాకలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.15కోట్లతో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలకు రూ. 50లక్షల చొప్పు న నిధులు కేటాయించామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు మంత్రి వివేక్. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నాం.. అర్హత కలిగి ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేశామన్నారు. రైతులకు 2లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్నారు.రుణమాఫీ కాని వారు ఎవరైనా ఉంటే వారి పేర్లు ఇస్తే రుణమాఫీ చేయిస్తానని హామి ఇచ్చారు.

## జనగామ జిల్లాలను రద్దు చేస్తే అగ్నిగుండమే

-మొదటిపేజీ **తరువాయి:** జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే జిల్లా అగ్నిగుండం అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జనగామలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాలను కలిపి తిరిగి వరంగల్ జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు నాయుని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే ఇక్కడి ప్రజలు ఊరుకోరన్నారు. జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెడతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇప్పుడు ఏకంగా జిల్లానే లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ముందు నుంచీ జనగామ జిల్లాను వ్యతిరేకించారని గుర్తు చేశారు. జనగామ జిల్లాను మూసేయాలని చూస్తే ప్రభుత్వమే మూత పడుతుందన్నారు. జనగామ జిల్లాను వరంగల్ కమిషనరేట్ పరిధి నుంచి తొలగించి ప్రత్యేకంగా ఎస్పీని కేటాయించాలన్నారు.

## సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

-మొదటిపేజీ **తరువాయి:** మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

-మొదటిపేజీ **తరువాయి:** రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

**రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)** మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గ్గదెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

-మొదటిపేజీ **తరువాయి:** వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా కైట్ ఫెస్టివల్

-మొదటిపేజీ **తరువాయి:** కనువిందు చేసే కైట్లు, నోరూరించే స్వీట్లతో.. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ స్వీట్స్ అండ్ కైట్స్ ఫెస్టివల్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం నగర వాసులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. తెలంగాణా పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న ఈ గ్రాండ్ ఈవెంట్‌కు దాదాపు 19 దేశాల నుంచి కైట్ ప్లయర్స్ హాజరయ్యారు. ఇక దేశంలోని వివిధ నగరాలకు చెందిన దాదాపు 50 మంది నేషనల్ కైట్ ప్లయర్స్, జంట నగరాలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన యువత సైతం భారీగా ఈ పంతగులు ఎగురవేసే కార్యక్రమానికి హాజరైంది. చిన్న స్థాయి నుంచి భారీ గాలి పటాలను పరేడ్ గ్రౌండ్స్ నుంచి ఎగురవేస్తున్నారు. థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, నైజీరియా, కెనడా, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, రష్యా, స్విట్జర్లాండ్, మలేషియా తదితర దేశాలకు చెందిన కైట్స్‌తో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇవి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు స్వీట్ ఫెస్టివల్‌లో భాగంగా 60 స్టాల్స్ ఏర్పాటు చేశారు. దాదాపు 200 మంది పోలీసులతో పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. కైట్ ఫెస్టివల్ మూడు రోజుల పాటు అంటే.. జనవరి 13 నుంచి 15 వ తేదీ వరకు జరగనుంది. ఉదయం 10:00 నుంచి రాత్రి 9:00 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇక హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌ను హైదరాబాద్ శివార్లలోని మూడు ప్రదేశాలలో నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం పరేడ్ గ్రౌండ్స్‌లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. జనవరి 16 నుంచి 19వ తేదీ వరకు సాయంత్రం 4:00 నుంచి రాత్రి 9:00 గంటల వరకు వీటిని నిర్వహించనున్నారు.

# బీఆర్ఎస్ ఫ్లెక్సీల్లో ఎమ్మెల్యే ఫోటో తప్పనిసరి -- కోటే హరీష్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 13 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో బీఆర్ఎస్ యూత్ పటాన్‌చెరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కోటే హరీష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆ ఫ్లెక్సీలలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఫోటో వినియోగించడంపై కొందరు నేతలు విమర్శలు చేయడం తగదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే గతంలో బీఆర్ఎస్ పార్టీ నుంచే ఎన్నికయ్యారని, కొద్ది రోజుల పాటు పార్టీకి దూరంగా



ఉన్నంత మాత్రాన పార్టీని విడిచినట్టుగా భావించడం సరికాదని స్పష్టం చేశారు. ఇప్పటికీ గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ సభ్యత్వం కొనసాగుతూనే ఉందని తెలిపారు. ఎవరు ఎంత విమర్శించినా రాబోయే కాలంలో కూడా బీఆర్ఎస్ ఫ్లెక్సీలలో స్థానిక ఎమ్మెల్యే ఫోటోను తప్పకుండా వినియోగిస్తామని, విమర్శలను పట్టించుకోబోమని కోటే హరీష్ ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువతకు ఎన్నికల్లో ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో, తనకు కూడా అవకాశం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెల్లాపూర్ పరిధిలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ సభ్యులు సురేష్, అభినవ్, జాఫర్, అరవింద్, శ్రీపల్, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూములు ఆక్రమిస్తున్న భూకబ్జాదారులను కఠినంగా శిక్షించాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ డిమాండ్**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 13 తెలంగాణ పత్రిక

పేదల భూములను అక్రమంగా ఆక్రమిస్తున్న భూకబ్జాదారులను తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. పేదల భూములను కబ్జాదారుల నుంచి రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పెద్ద కంజర్ల గ్రామంలో రైతు రవీందర్ యాదవ్‌కు చెందిన సర్వే నంబర్లు 125, 101, 102లలోని 6 ఎకరాల భూమిని గత 50 సంవత్సరాలుగా వారి కుటుంబ కబ్జాలో ఉన్నాయని, పాస్‌బుక్కులు ఉండటంతో పాటు రైతు బంధు కూడా పొందుతున్నారని తెలిపారు. అలాంటి భూమిపై భూకబ్జాదారులు కన్నేసి రాత్రికి రాత్రే గుండాలను తీసుకువచ్చి రాళ్లు పాతి అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ విషయం





తెలుసుకున్న రవీందర్ యాదవ్ కుటుంబ సభ్యులు వెంటనే అడ్డుకుని బీజేపీ నాయకులకు సమాచారం అందించగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, పటాన్‌చెరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్త, మండల అధ్యక్షులు వీరేశం, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబానికి మద్దతు ప్రకటించారు. అనంతరం కబ్జాదారులు పాతిన రాళ్లను తొలగించారు. అయితే వారు కంకర, ఇసుకను అక్కడే వదిలి వెళ్లిపోయారని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, భూకబ్జాదారులపై పోలీసులు కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భూకబ్జాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి శిక్షించేందుకు బీజేపీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, పటాన్‌చెరు అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్త, మండల బీజేపీ అధ్యక్షులు వీరేశం, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ సర్కిల్‌లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్

**-మాస్ ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహణ**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 13 తెలంగాణ పత్రిక

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా డిప్యూటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్, బీరంగూడ, ఆర్‌సి పురం, భారతి నగర్, బొల్లారం డివిజన్లలోని పలు కాలనీల్లో "మాస్ ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ డ్రైమ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వినియోగం ముగిసిన ఎలక్ట్రానిక్ వస్తువులను సంబంధిత వార్డు కార్యాలయాల్లో అందజేయాలని సూచించారు. శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి



అందజేయాలని కాలనీవాసులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే అంటువ్యాధులు ప్రబలకుండా



ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజుజు వెంకటరమణ, ాజు (ాఔవీ) తిరుమలేష్, కార్యాలయ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా అమలు చేస్తున్నాం

**-ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**-మేడారంలో మరో 200 సంవత్సరాలు నిలిచేలా రాతి నిర్మాణాలతో అభివృద్ధి పనులు**

**-అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 13

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లలా భావిస్తూ ప్రజా ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార--పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మున్సిపల్ మార్కెట్



భవనం, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.7 కోట్ల వ్యయంతో మంజూరైన అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దమ్మపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క--సారలమ్మ మహాజాతర ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇది ఆదివాసీల అతిపెద్ద ఆధ్యాత్మిక జాతరగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు మేడారానికి తరలివచ్చే మహోత్సవమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, కాకతీయుల కాలం



నాటి నిర్మాణ శైలిని తలపించేలా రాతి నిర్మాణ పద్ధతిలో మరో 200 సంవత్సరాలు నిలిచే విధంగా మేడారం సమ్మక్క--సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానున్నారని, 19న మేడారం పునరుద్ధరణ, అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. గత రెండు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని మంత్రి తెలిపారు. దాని ఫలితంగానే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 శాతం స్థానాల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఇదే విశ్వాసంతో రానున్న ఎన్నికలలో కూడా ప్రజలు ప్రజా ప్రభుత్వానికే మద్దతు ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు,

# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి

భద్రాద్రి కొత్తగూడెం13 జనవరి( తెలంగాణపత్రిక)




జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పలు రంగాల్లో ఉచిత శిక్షణను అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కే వెంకట రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సం.లు కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. సర్వేయర్, కనస్ట్రక్షన్, ఎలక్ట్రిషన్, ప్లంబర్ జనరల్, పెయింటర్, డెకరేటర్ వంటి వాటిపై 90 రోజుల పాటు శిక్షణను అందించి నూటికి నూరు శాతం ఉపాధి కల్పిస్తామన్నారు. సర్వేయర్కు ఇంటర్ పాస్, ఐటిఐ పాసై ఉండాలని, కనస్ట్రక్షన్, ఎలక్ట్రిషన్కు పదో తరగతి ఆ పైన, మిగతా వాటికి 7వ తరగతి ఆ పై చదువులున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత యూనిఫాం, షూ, హెల్మెట్, స్టేషనరీ ఇస్తారని, శిక్షణ అనంతరం న్యాక్ సర్టిఫికెట్ ఇస్తారని, ఉచిత భోజనంతో పాటు హాస్టర్ సదుపాయం ఉంటుందని చెప్పారు. అదే విధంగా గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ ట్రైనింగ్ కూడా ఇస్తారని, పూర్తి వివరాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం రోడ్, సుదిమళ్ల, ఇల్లెందు, 9849248650, 98074674319 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 19 తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని

# విధినిర్వహణలో అంకితభవంతో పనిచేయాలి జిల్లా ఎస్పీ

సంగారెడ్డి జనవరి 30 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....



జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ పరదోచ్ పంకాజ్ సూచించారు. సిబ్బందికి వ్యక్తిగత వృత్తిపరమైన సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చెడు వ్యసనాలు, స్నేహాలకు అలవాటు పడి విధుల్లో నిర్లక్ష్యం వహించి, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కొందరు పోలీసులు తమ సంత విషయాలలో బానిసలుగా మారి పోలీస్ శాఖకు అవమానంగా ప్రవర్తిస్తున్నారని ఆయన తెలిపారు. అలాంటి పనులు మానుకొని మానసికంగా ఏదైనా ఉంటే స్వయంగా ముందుకు వచ్చి చెప్పి పోలీసు శాఖలోని సరిచేసుకునే విధంగా ఉండాలని ఆయన తెలియజేశారు. తప్పుడు ప్రవర్తనలు చెడు అలవాట్లకు అలవాటు పడితే శాఖపరమైన చర్యలు తప్పు అంటున్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీలో 83, 668 మంది ఓటర్లు

సంగారెడ్డి జనవరి 13 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీలో మొత్తం 83, 66 8 మంది ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. వీరిలో 41. 579 మంది పురుషులు, 42.081 మంది మహిళలు, 8 మంది ఇతర ఓటర్లు ఉన్నారని ఆయన వెల్లడించారు. ఈ వివరాలు మున్సిపల్, కలెక్టర్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# జైపాల్ రెడ్డి పేరుతో కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

**-న్యాయవాది భోజరాజు ప్రశాంత్**

తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం



కల్వకుర్తి ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా మార్చాలని కల్వకుర్తి న్యాయవాది భోజరాజు ప్రశాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరుతో కల్వకుర్తిని జిల్లాగా ప్రకటించాలని, కల్వకుర్తి జిల్లా ఏర్పడితే కేశంపేట్,ఆమనగల్,డిండి చారగొండ, మిడ్జిల్,మాడుగుల,తలకొండపల్లి, ఊరుకొండ కల్వకుర్తి,వంగూరు మండలాలతో పాటు మరికొన్ని మండలాలను కలుపుకొని కల్వకుర్తిని జిల్లాగా ప్రకటించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హయాంలో జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే ఎప్పటికీ చరిత్రలో గుర్తుండిపోతుందని భోజరాజు ప్రశాంత్ అన్నారు.

# టికెఆర్ రెస్టారెంట్ లక్కీడ్రా స్కీం రద్దు

**-అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 13 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ నుంచి కిష్టారెడ్డిపేటకు వెళ్లే వంద అడుగుల రోడ్డుకు ఆనుకుని ఉన్న టికెఆర్ రెస్టారెంట్ అద్దె వ్యవహారంలో బిల్డింగ్ యజమాని ప్రవర్తనపై అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని రెస్టారెంట్ యజమాని గోపాల్ రెడ్డి తెలిపారు. వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉన్న వారికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో రూ.500 చెల్లిస్తే రెస్టారెంట్ యజమానిగా మారేలా ప్రత్యేక లక్కీ డ్రా స్కీంను ప్రారంభించినట్లు చెప్పారు. చిన్న మొత్తంతో వ్యాపార యజమానిగా మారే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ లక్కీ డ్రాను నిర్వహించామని, ఇప్పటికే పలువురు రూ.500 చొప్పున చెల్లించి టికెట్లు కొనుగోలు చేశారని తెలిపారు. అయితే, బిల్డింగ్ యజమాని తన అనుమతి లేకుండా రెస్టారెంట్‌లోని సామాన్లను తీసుకెళ్లడంతో అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కేసు పరిధిలో ఉండటంతో ఈ నెల 14వ తేదీన జరగాల్సిన లక్కీ డ్రాను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. లక్కీ డ్రా కోసం రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికీ వారి డబ్బులను పూర్తిగా తిరిగి చెల్లిస్తామని గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. టికెట్ కొనుగోలు చేసిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే సదుద్దేశంతోనే లక్కీ డ్రాను రద్దు చేస్తున్నామని చెప్పారు. తన పరిస్థితిని అర్థం చేసుకుని అపార్థాలు లేకుండా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి డబ్బులు బాధ్యతగా తిరిగి చెల్లిస్తానని గోపాల్ రెడ్డి తెలిపారు.

# త్రాగునీటి పరిష్కరణ దిశగా పాలకవర్గం



భిక్కనూరు,జనవరి13 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలోని 12వ వార్డు మసులవాడలో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని కొత్త మోటర్ ను దించడం జరిగింది, దీని ద్వారా ఆవార్డు పరిధిలోని ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించడమైనది,తద్వారా ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తపరిచారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయిగౌడ్,ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి,వార్డ్ సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి,బుడ్డ సత్తయ్య,నట్ట లింగం,గజ్జివెల్లి మాధవరెడ్డి, కంతి నర్సింలు,పిల్లి బాబు, ఈరా స్వామి, నాలికి రాకేష్, అనిల్ కుమార్ వార్డు ప్రజలు పాల్గొన్నారుద

# భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**-ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేసిన.... ఎంపీడీవో వంశీదర్**



మాడుగులపల్లి/నల్గొండ/జనవరి 13:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది . ఇట్టి పోటీలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీడీవో వంశీదర్ హాజరై మొదటి బహుమతి ప్రానుష, రెండవ బహుమతి మమత, మూడో బహుమతి సౌజన్య, నాలుగో బహుమతి వసంత, ఐదవ బహుమతి కావేరి, బహుమతులు అంది ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు సంక్రాంతి పండుగ అనేది చాలా ఆనందకరమైనటువంటి పండగని సాంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని వారు అన్నారు. ఈ యొక్క పండగ ను మూడు రోజులు సాంప్రదాయ బద్ధంగా పిల్లలు పెద్దలు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగని అన్నారు. అనంతరం మాడుగులపల్లి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుల్లెంల శ్రీకర్ స్థానిక మాడుగులపల్లి ఏడో వార్డు మెంబర్ గువ్వ రవీందర్ రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి దేవ రెడ్డి మల్లారెడ్డి, కట్ట ఎస్ అన్నా రెడ్డి, చింతకుంట్ల సైదిరెడ్డి, రవి, మధు, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో ఉన్న సమస్యల గురించి వార్డు మెంబర్లను అడిగి తెలుసుకుంటున్న సర్పంచ్

**- గొల్ల. నరసింహ యాదవ్.హులగేరా సర్పంచ్**

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్:- జనవరి13:-



గ్రామంలో ఉన్న సమస్యలను జరగవలసిన అభివృద్ధి గురించి చేయవలసిన పనుల గురించి గ్రామసర్పంచ్ గారు మాట్లాడుతూ అందరూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని తన మన అనే భేదం లేకుండా ఏక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి చేయించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని వార్డ్ మెంబర్లకు తన సందేశాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి గారు పాల్గొనడం జరిగింది.

# ఆర్కోటం చిన్న నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం

**-రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 13.

కడ్తాల్ మండలంలోని మక్త మాధారం గ్రామంలో నిన్న అనారోగ్యంతో మృతి చెందిన ఆర్కోటం చిన్న నారాయణ కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించారు,మృతుడు ఆర్కోటం చిన్న నారాయణ కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి ఏలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అన్నివేళలా అందుబాటులో ఉండి సహాయం



చేస్తానని తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈసందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మక్త మాధారం గ్రామానికి చెందిన ఆర్కోటం చిన్న నారాయణ అనారోగ్యంతో మరణించడం జరిగిందని అట్టి కుటుంబానికి అండగా ఉండడమే కాకుండా ఆర్థిక సాహాయం చేసినందుకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచులు నరసింహ గౌడ్,ప్రియ రమేష్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,మాజీసర్పంచులు సులోచన సాయిలు,హరిచంద్ నాయక్ వార్డ్ సభ్యులు బండి సరిత నాగేష్,యాదగిరి,మాజీ ఉప సర్పంచ్ బండి గణేష్,రాజు,వార్డు సభ్యులు మహేందర్,నాయకులు సత్యనారాయణ గౌడ్, నరేష్,జంగయ్య,బిక్షపతి,నరేందర్,రమేష్,రామస్వామి ,మహేష్,నరేష్ గౌడ్,రాజు తదితరులు ఉన్నారు.

# భిక్కనూరు గడ్డపై మరో చరిత్రాత్మక పోరాటం - కాలుష్య పరిశ్రమలపై 'యువ' గర్జన

**- తెలంగాణ పత్రిక సర్వేలో సంచలన నిజాలు...**
**- దాదాపు 50 వేల మంది ప్రజల ఆకాంక్ష..**
**- పరిశ్రమలకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై ఉద్యమం రానుందా..**
**- భిక్కనూరు గడ్డ మరోచరిత్ర లికించనుందా....**

భిక్కనూరు,జనవరి 13 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )

ఒకప్పుడు పచ్చని పొలాలు, ప్రశాంతమైన జీవనానికి నిలయమైన భిక్కనూరు ప్రాంతం ఇప్పుడు ఒక అగ్నిపర్వతంలా మారుతోంది. అభివృద్ధి పేరిట పర్యావరణాన్ని బలిపెడుతూ, స్థానిక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే 'కాలుష్య పరిశ్రమల' స్థాపనపై యువత యుద్ధం ప్రకటించింది. 'తెలంగాణ పత్రిక' నిర్వహించిన తాజా సర్వేలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఇక్కడ ప్రభుత్వం మరియు పారిశ్రామికవేత్తలు వేస్తున్న అడుగులు, స్థానిక ప్రజల పాలిట మరణశాసనాలుగా మారుతున్నాయన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. పార్టీలకి అతీతంగా యువత ఆలోచన భిన్నంగావుంది. తమ ఉరి కోసం పుట్టిన గడ్డ కోసం ఎంత దూరం వెళ్ళడానికైయినా వెనుకాడ్డం లేదు. ఊరి మీద మమకారం తమ తాతలు నడయాడిన నేల కోసం తల్లడిల్లుతున్నారు.

**18 గ్రామాల ఏకీకరణ ఉప్పెనలా కదులుతున్న యువతరం**

భిక్కనూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల ఉన్న సుమారు 18 గ్రామాల ప్రజలు ఇప్పుడు ఒకే తాటిపైకి వచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ గ్రామాన యువత ఏకమవుతోంది. ఈ 18 గ్రామాల పరిధిలోని ప్రతి ఇంటి నుంచి ఒక గొంతుక వినిపిస్తోంది.తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములు,పీల్చే గాలి, తాగే నీరు కలుషితం కాకుండా కాపాడుకోవడమే లక్ష్యంగా 'ఉమ్మడి కార్యాచరణ' దిశగా అడుగులు వేస్తున్నారు.ఈ ప్రజా ఉప్పెన కేవలం ఒక నిరసన కాదు,ఇది ఆ ప్రాంత ఉనికిని కాపాడుకునే ఆత్మగౌరవ పోరాటంగా మారుతోంది.ఇన్ని వేల మంది ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి కొందరు బడా వ్యాపారులు వారు సంపాదించుకోవడానికి పరిశ్రమలు అనే విషయాన్ని మండల కేంద్రంలో స్థాపించి తమ మనుగడమే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని తమ బాధను వ్యక్తపరిచారు.పోరాటాలు తమ టీమి కొత్త కాదని తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగసిన కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం మరో ఉద్యమానికి సిద్ధమవుతోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు అని తెలియజేశారు.రోజు చస్తూ బ్రతకడం కంటే ఒకేసారి చావనైనా చస్తాము కానీ పరిశ్రమలను ఈ గడ్డమీద పుట్టనివ్వము అని శబదం చేస్తున్నారు.

**రాజకీయాలకు అతీతంగా 'జేఏసీ' ఏర్పాటు....**

సాధారణంగా ఏ చిన్న ఉద్యమం జరిగినా దాని వెనుక ఏదో ఒక రాజకీయ పార్టీ హస్తం ఉంటుంది. కానీ, భిక్కనూరు ఉద్యమంలో ఒక కొత్త ఒరవడి కనిపిస్తోంది.
యువత రాజకీయ పార్టీల జెండాలను, సిద్ధాంతాలను పక్కన పెట్టారు.
"మా సమస్య మాది.. మా పోరాటం మాది" అంటూ పార్టీలకి అతీతంగా ఒక శక్తివంతమైన




జాయింట్ యాక్షన్ కమిటీ ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నారు.
ఇట్టి ఆలోచన ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తుంది పార్టీలను పక్కన పెట్టి పార్టీలకతీతంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రజా పోరాటాన్ని ముందుకు తీసుకోవాలని ఆలోచన చేస్తున్నారు. సమిష్టి కృషితో నాయకులు కలిసి వస్తే స్వాగతిస్తామని లేనిచో స్వతంత్ర పోరాటాన్ని సాగిస్తామని గంటాపదంగా చెబుతున్నారు.

**విశ్వసనీయత కోల్పోయిన పార్టీలు...**

ప్రధాన రాజకీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం పర్యటనలు చేస్తూ, మాటలకే పరిమితం అవుతున్నాయని యువత గ్రహించింది. అందుకే, ఏ పార్టీ ప్రమేయం లేకుండా తమ గొంతును తామే వినిపించాలని నిర్ణయించుకున్నారు. ఏ చిన్న ఎన్నికలు జరిగినా పేరున్న పార్టీలన్నీ అది చేస్తాశీ ఇది చేస్తామంటూ హామీలు ఇచ్చి తప్పించుకునే ఈ రోజులలో దాదాపు 50 వేల మంది అరణ్యరోధన కనబడడం లేదా అని ప్రశ్నిస్తున్నారు.ఈ పోరాటంలో తమతో ముందుకు రాకపోతే రానున్న ఎన్నికలలో గ్రామంలో అడుగుపెట్టనివ్వబోమని తెగేసి చెప్తున్నారు.
ప్రణాళికాబద్ధమైన పోరాటం కోసం అడుగులు..

**ఒక్కో గ్రామం.. ఒక్కో రోజు రాస్తా రోకో!**

ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు యువత ఒక వినూత్నమైన మరియు వ్యూహాత్మకమైన ప్రణాళికను సిద్ధం చేసింది. కేవలం ఒక్క రోజు ధర్నా చేసి వదిలేయకుండా, నిరంతర ఒత్తిడిని పెంచేలా ప్రణాళికలు రూపొందించారు. అలా చేయడం వలన ఇట్టి ప్రమాదాన్ని జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో అందరికీ తెలిసేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు.అదే కనక జరిగితే మరొక భారీ ఉద్యమం జిల్లాలో చూడక తప్పదు.ప్రతి రోజూ ఒక్కో గ్రామం వంతున ప్రధాన రహదారులను దిగ్బంధించడం.దీనివల్ల నిరసన సెగ ప్రతిరోజూ ప్రభుత్వానికి తగులుతూనే ఉంటుంది.అలాగే రాష్ట్రస్థాయిలో కూడా ఈ ఉద్యమం ముందుకు వెళు తుంది అని సామాజిక కార్యకర్తలు అలాగే పర్యావరణ ప్రేమికులు తమకు అండగా నిలబడే అవకాశాలు పెరుగుతాయని ఒక వినూత్న ఆలోచనలకు తెరతీస్తున్నారు.

**నిర్బంధం నుంచి నిరసన దాకా...**

అధికారులు తమ గోడు వినే వరకు ఈ శృంఖల నిరసనలు కొనసాగించాలని గ్రామాల వారీగా కమిటీలు తీర్మానం చేసే ఆలోచనలో ఉన్నాయి. అదే కనక జరిగితే ఈ ఉద్యమం ఉధృతి పెరగక మానదు. మున్సిపల్ ఎన్నికల అధికార పార్టీకి చిక్కులు తప్పేలా లేవు. చుట్టం చూపుగా వచ్చే అధికారులు వాళ్లకి అవసరం లేదని ప్రజా గొంతును ప్రభుత్వానికి అందించే అధికారులు కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు.
ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా దాదాపు 2000 మంది యువకులు తమ నిరసన గళాన్ని




వినిపించిన ఇప్పటివరకు అధికారులు కానీ ప్రభుత్వం కానీ తీసుకున్న చర్యలు తెలపకపోవడంతో దాదాపు అందరూ కోపోద్రిక్తులై ఉన్నారు.

**2000 మందితో బైక్ ర్యాలీ కలెక్టరేట్ ముట్టడికి సన్నద్ధం**

ఈ పోరాటంలో అత్యంత కీలకమైన ఘట్టం 'బైక్ ర్యాలీ'. దాదాపు 2000 మంది యువకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించాలని నిర్ణయించారు. ఇదే కనక జరిగితే భిక్కనూరు మండలం యొక్క ప్రమాద తీవ్రతను జిల్లా స్థాయిలో అందరికీ తెలిసేలా వ్యక్తమవుతుందని ఆలోచన చేస్తున్నారు.ఇది కేవలం సంఖ్యకు సంబంధించినది కాదు, యువతలోని ఆగ్రహానికి సంకేతం.
18 గ్రామల నుంచి వచ్చే యువ సైన్యం తమ గోడును వినిపించేందుకు,జిల్లా యంత్రాంగాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతోంది.?ఈ ముట్టడి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టిని ఆకర్షించి,పరిశ్రమల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తేవడమే వీరి ప్రధాన ఉద్దేశంగా తెలుస్తుంది.

**రాజకీయ పార్టీల 'మాటల'పై యువత అసహనం**

తెలంగాణ పత్రిక సర్వేలో తేలిందేమిటంటే.. ప్రస్తుత రాజకీయ నాయకులపై ప్రజల్లో ముఖ్యంగా యువతలో తీవ్రమైన నమ్మకరాహిత్యం నెలకొంది. "నాయకులు వస్తారు.. ప్రసంగాలు చేస్తారు.. కానీ పని కాగానే వెళ్లిపోతారు" అన్న భావన బలంగా నాటుకుపోయింది.అందుకే వారిని కేవలం 'మాటలకే పరిమితం' చేసి,అసలైన క్షేత్రస్థాయి పోరాటాన్ని యువత తమ భుజస్కందాలపై వేసుకుంది.పార్టీలకంటే ప్రజలే ముఖ్యం అనే సందేశాన్ని ఈ ఉద్యమం బలంగా చాటుతోంది.ప్రభుత్వం మేల్కొంటుందా? అభివృద్ధిని ఎవరూ వ్యతిరేకించరు, కానీ ఆ అభివృద్ధి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి జరగకూడదు అన్నదే భిక్కనూరు యువత నినాదం.18 గ్రామాల భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ కోసం సాగుతున్న ఈ 'యువ ఉప్పెన' అధికార యంత్రాంగానికి ఒక పెద్ద సవాలుగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి స్థానిక ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. లేనిపక్షంలో, భిక్కనూరు మండలం మరో చారిత్రాత్మక ప్రజా ఉద్యమానికి సజీవ సాక్ష్యంగా నిలవడం ఖాయం.

# షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కామారెడ్డి,జనవరి13,



కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన అల్లం ప్రభులింగం అదివారం రోజున అనారోగ్యంతో మరణించగా షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువ నాయకులు ఇలియాస్ సహకారంతో మంగళవారం రోజున జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ 5,000 నగదు బాధిత కుటుంభానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద రాజిరెడ్డి, రోడ్డ రాజు, మహాలింగం,రంగు శ్రీనివాస్, 1వార్డ్ సభ్యులు శివనూరి అనసూయ, కళావతి,బొంద శివ కుమార్,బొమ్మల రాకేష్, సతీష్,మాల జంగం ప్రతినిధులు వీరస్వామి ,కాశీలింగం,రాజు,విజయ్,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథలయాలకు వైఫై కోసం 60 వేలఆర్థిక సహాయం అందించిన ఇలియాస్

**కామారెడ్డి ,జనవరి 13, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**

రాష్ట్ర యువజన నాయకులు ఇలియాస్ భాయ్ కామారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ కామారెడ్డి ని మంగళవారం సందర్శించారు. ఇట్టి కార్యక్రమం లో భాగముగా చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గ్రంధాలయములో వైఫై సౌకర్యం గురించి అడగానే కామారెడ్డి జిల్లా పరిధిలోని దోమకొండ, బీబీపేట్, బిచ్కుంద, భిక్నూర్ , ఎల్లారెడ్డి మండల



గ్రంథలయాలకు ఒక సంవత్సరం కాలానికి వైఫై

ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు గాను మొత్తం రూ.60,000/- (అరవై వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. మద్ది చంద్రకాంత్ రెడ్డి చైర్మన్ జిల్లా గ్రంధాలయ సంస్థ కామారెడ్డి గారు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమం లో సందీప్ మరియు గంప ప్రసాద్ జిల్లా గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నరు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ







## -అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు

## -- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 13, తెలంగాణ పత్రిక.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. అశ్వారావుపేట మున్సిపాలిటీలో రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, తోట దేవి ప్రసన్న పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భూమిపూజ అనంతరం నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందన్నారు. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

**మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట**

అశ్వారావుపేట మున్సిపాలిటీలో చేపట్టనున్న అభివృద్ధి పనుల ద్వారా అంతర్గత రహదారుల విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, తాగునీటి సరఫరా మెరుగుదల, వీధిదీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి వంటి పలు కీలక పనులు చేపడతామని మంత్రి వివరించారు. ఈ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన జీవన విధానం అందుబాటులోకి వస్తుందని అన్నారు.

**సమన్వయంతోనే అభివృద్ధి ఎంపీ రామ సహాయం.**

ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ, కేంద్రం--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అశ్వారావుపేట ప్రాంతానికి అవసరమైన అదనపు నిధులు, అభివృద్ధి పథకాలు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులే ప్రభుత్వ విజయానికి కొలమానమని అన్నారు.

**హామీల అమలే లక్ష్యం. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేయించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

**సర్పంచ్‌లకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అధికార పార్టీ సర్పంచ్‌లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, గ్రంథలయ చైర్మన్ వీరబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, అశ్వారావుపేట మండల అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ బాబు, బత్తుల అంజి, బొజ్జ నాయక్, పరుష వెంకట్, కోల లక్ష్మీనారాయణ, ప్రమోద్, రమేష్, సన్నంశెట్టి సత్యనారాయణ, మిండ హరిబాబు, చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, రావు గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, స్థానికులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రజాపక్షమే జర్నలిజం పరమార్థం: ఇన్చార్జి ఎమ్మార్వో రామ్మోహన్

**-ఘనంగా 'చార్మినార్ ఎక్స్ ప్రెస్ల 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 13 :**

ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, ప్రజల పక్షాన నిలిచే పాత్రికేయులు సమాజానికి దిక్సూచి వంటి వారని జన్నారం మండల ఇన్చార్జి ఎమ్మార్వో రామ్మోహన్ అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలో ఖానాపూర్ నియోజకవర్గ పాత్రికేయులు నవీన్ దాసండ్ల (చార్మినార్ ఎక్స్ ప్రెస్) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన



సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ, మరోవైపు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పటిష్టమైన వారధిగా ఉంటూ క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. హాజరైన ప్రముఖులు: ఈ కార్యక్రమంలో జనం ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు శ్రావణ్ కుమార్ (6 న్యూస్), జితేందర్ ( తెలంగాణ పత్రిక), శరత్ (పోరు తెలంగాణ), గణేష్ (నిజం చెపుతాం) తదితరులు పాల్గొన్నారు. క్యాలెండర్ రూపకల్పనలో చొరవ చూపిన నవీన్ దాసండ్లను తోటి పాత్రికేయులు అభినందించారు.

# గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి క్రీడ పోటీలు

**-కద్తాల్ మాజీ జెడ్పిటిసి సభ్యులు దశరథ్ నాయక్**

**తెలంగాణ పత్రిక కల్వకుర్తి ప్రతినిధి (జనవరి 13)**

కడ్తాల్ మండల కేంద్రంలోని నర్లకుంటతండా గ్రామపంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ లో ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ క్రీడాకారులతో మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేల క్రీడలకు ప్రభుత్వాలు ప్రోత్సాహం ఇవ్వాలని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర,జాతీయ స్థాయి వరకు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన అవకాశాలు కల్పించాలని ఈ క్రీడల వల్ల యువతలో ఆరోగ్య అవగాహన, క్రీడలపై ఆసక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించే ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు.నేటి యువత మొబైల్ ఫోన్ లా, వైపు చెడు వ్యసనాల వైపు ఆకర్షితమవుతున్న ఈ తరుణంలో క్రీడలు వారిని సరైన దారిలో నడిపించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు.క్రీడలు శారీరక





దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక బలాన్ని, క్రమశిక్షణను,సహనం, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ వివరించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువత పోటీ తత్వాన్ని ఆరోగ్యకరంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకుంటారని అన్నారు. విజయం సాధించినప్పుడు ఆనందాన్ని, ఓటమిని ఎదుర్కొన్నప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగే తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో యువత అధిక సంఖ్యలో పాల్గొని,తమ ప్రతిభను చూపించి ఆయా గ్రామాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు.విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సరైన మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రామ్ చందర్ నాయక్, శీను నాయక్, ఉపసర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచులు పూజా దేవా నాయక్, హరిచంద్ నాయక్ ,రాములు నాయక్ ,వార్డు సభ్యులు శీను,నాయకులు రమేష్, భాస్కర్ ,హరి ,వినోద్, గణేష్ ,మురళి, శ్రీకాంత్, రవి, క్రీడాకారులు, యువకులు ఉన్నారు.

# అభివృద్ధి...సంక్షేమాలకు సమ ప్రాధాన్యత : మంత్రి పొంగులేటి



**తెలంగాణ పత్రిక జనవరి 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

అశ్వారావుపేట : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.1.50 కోట్లతో మున్సిపల్ మార్కెట్ భవనం, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి కూడా శంకుస్థాపన చేశారు. దమ్మపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకెళ్తోందన్నారు. సమ్మక్క - సారలమ్మ మహాజాతర ఈ నెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాకతీయుల కాలం నాటి నిర్మాణ శైలిని అనుసరిస్తూ మేడారం ఆలయాన్ని రాతి నిర్మాణాలతో అభివృద్ధి చేస్తున్నామని, ఇవి మరో 200 సంవత్సరాలు నిలిచేలా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానుండగా, 19న అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు నిజాంసాగర్ ఎస్సై




**జుక్కల్ నియోజకవర్గం/ తెలంగాణ పత్రిక జనవరి 13**

రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని, అధిక వేగాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుని, తమ కుటుంబాల భద్రతను కాపాడుకోవాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నడిగూడెంలో కొనసాగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్.

**నడిగూడెం జనవరి :13 (తెలంగాణ పత్రిక)**



ఈ నెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా రెండో రోజు కార్యక్రమంలో భాగంగా నడిగూడెం గ్రామంలో చెత్త కుప్పలు ఎత్తి, వీధులను శుభ్రపరిచి, వీధుల వెంట పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజ్,నాగవరపు సరస్వతి రాము,గుండు మహేందర్ ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్,పల్లపు శ్రీనివాస్,కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, సాజిద్ జానీ, పల్లపు గోపాల్, గ్రామస్తులు తంగెళ్ల లింగయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మండల మహిళ సమాఖ్య రివ్యూ సమావేశం



భిక్నూరు,జనవరి13 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలో గల మహిళ సమాఖ్య భవనంలో సిబందితో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసినారు,ఈ సమావేశంలో ఏ,పీ,ఎం సాయిలు మాట్లాడుతు మండలంలో 20 గేదెలు శ్రీనిధి రుణాల ద్వారా ఇవ్వవలసిందిగా సీ,సీ,లను ఆదేశించారు,పి,ఎం,ఎఫ్,ఎం,ఈ ద్వారా 11 యూనిట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు, సంఘాల లావాదేవీలను ఎప్పటికప్పుడు సరిగా ఉండేలా చూడాలని సూచించారు,బ్యాంకు లింకేజీ 100% ప్రగతి సాధించిన సీ,సీ,లను అభినందించారు,ఈ కార్యక్రమంలో సి,సి,లు బాలచంద్రం, వెంకటేశం, శ్రీనివాస్, స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను గుర్తించటమే సీఎం కప్ లక్ష్యం : దున్న శ్రీనివాస్.



నడిగూడెం జనవరి :13 (తెలంగాణ పత్రిక)

గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన సీఎం కప్ 2025 రెండో ఎడిషన్ లో భాగంగా క్రీడలను విజయవంతం చేయాలని నిర్వహించిన టార్చ్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడా రంగాలకు అధిక నిధులు కేటాయిస్తూ మండల,డివిజన్,జిల్లా, రాష్ట్రస్థాయిలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్, ఎంపీఓ విజయ్ కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలరావు, నడిగూడెం పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్, పల్లపు శ్రీనివాస్ పాతకోట్ల రాము, షేక్ మౌలాన, శ్రీరాముల శ్రీను, కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, వివిధ గ్రామాల జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ముంబైలోఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న సీనియర్ జర్నలిస్టు బాబురావు

-బాబురావును అభినందిస్తున్న ప్రముఖులు రాజేంద్ర సింగ్

తెలంగాణ పత్రిక జనవరి 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో







ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రభ రిపోర్టర్ ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎంపీ బాబురావు ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డును అందుకున్నారు. మంగళవారం ముంబాయిలోనిజిసిసి క్లబ్ వేదికగా 20 26 గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో భాగంగా వారికి మానవ హక్కుల పరిరక్షణ సంస్థలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా సేవలందిస్తున్నందుకు గాను మానవ హక్కులకు పరిరక్షణ పేద వర్గాలకు సేవలు అందిస్తున్నందుకుగాను వారికి ఈ గౌరవం లభించింది. ఈ ప్రతిష్టాత్మమైనటువంటి ప్రశంసా పత్రం అవార్డును హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ హజ్ షేక్,నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్ర సింగ్ వాలచేతుల మీదుగా అంబేద్కర్ నేషనల్ ప్రశంస పత్ర అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తమ సేవలకు గాను ముంబాయిలో ప్రశంస పత్ర అవార్డు అందించినటువంటి ప్రముఖులకు వివిధ వర్గాల ప్రజలకు సహకరించినటువంటి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## మురుగు కాలవల దుస్థితిపై స్థానికుల ఆవేదన, పట్టించుకోని మున్సిపల్ అధికారులు

సంగారెడ్డి జనవరి 13 తెలంగాణ పత్రిక ప్రతినిధి....





సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో మరియు పక్కనే ఉన్నటువంటి సాయి నగర్ కాలనీ రెండు కలిసి ఉండటం వలన మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. గత మూడు నాలుగు రోజులుగా మురుగు మీరు రోడ్లపై ప్రవహిస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సెంటన్తోని పాఠశాల ముందున్న రోడ్లపైనే ఈ దుస్థితి ఉన్నందున అలాగే సెంటాంతోని వెనుక భాగం రోడ్డులో సాయి నగర్ కాలనీ వాసుల కూడా అదే దుస్థితి నడిచి రావాలన్నా చెప్పులపై స్కూలుకు పోవాలన్న విద్యార్థులకు ఆటంకంగా మారింది. విద్యార్థులు స్కూలుకు పోయే టైం ముందు పాఠశాల ముందున్న రోడ్డుపైనే ఈ దుస్థితి నిలవడంతో కంపు కొడుతున్న నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల దోమల బెడద పెరిగి పిల్లలు జరాల బారిన పడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సాయి నగర్ కాలనీవాసులు కూడా ఆవేదన వ్యక్తం చేసి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని తెలుపుతున్నారు. ఇకనైనా నిద్రలేచి కాలనీవాసుల దుస్థితిని చూసి రోడ్లపై నడుస్తూ వచ్చి మా యొక్క బాధలను తెలుసుకొని మున్సిపల్ అధికారులు మరియు కాలనీలో ఉన్నటువంటి మున్సిపల్ కౌన్సిలర్లు పట్టించుకోని పని చేసి పెట్టాలని కాలనీవాసులు కోరుచున్నారు.

## అశ్వారావుపేట -- దమ్మపేట మండలకేంద్రాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**-15 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి**

**-5 కోట్ల సెంట్రల్ లైటింగ్ ప్రారంభం**

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 13





అశ్వారావుపేట దమ్మపేట మండల కేంద్రాలలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి టీపీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గపర్యటించారు ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో రూ. 15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు నూతన మున్సిపాలిటీ భవనం మార్కెట్ భవనాల సముదాయం పబ్లిక్ టాయిలెట్లు సీసీ రోడ్లు సీసీ డ్రైనేజీలు దొంతికుంట చెరువు సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు అనంతరం శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఘనంగా సన్మానించారు అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న రంగవల్లి పోటీలను ప్రారంభించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు దమ్మపేట మండలం మందలపల్లి నుంచి దమ్మపేట వరకు రూ. 5 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 13




11.01.2026 నుండి 17.01.2026 వరకు భారతదేశ వ్యాప్తముగా నిర్వహించే జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల కార్యక్రమం లో భాగముగా ఈ మంగళవారము నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు జాతీయ రహదారి భద్రతా వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఎం. ఉష హాజరై సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని ఉద్యోగులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భముగా ఏఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఎం. ఉష మాట్లాడుతూ ఉద్యోగులందరూ రహదారి భద్రతా నియమాలపై అవగాహన కలిగిఉండాలనే ఉద్దేశం తో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సంధర్భముగా రహదారులపై ప్రయాణించే డ్రైవింగ్ చేసే సమయం లో తీసుకొనవలసిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి అని, మద్యం సేవించి అస్సలు వాహనం నడపకూడదు అని, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్‌లను ఉపయోగించకూడదు అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని మీ భద్రతే మీ కుటుంబ భద్రత అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఎం. ఉష, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత, వెల్ఫేర్ ఆఫీసర్ ఎంఅబశ్రీశ్రీడి.ఖలీల్ అహ్మద్, సూపరింటెండెంట్ లు, డాక్టర్లు, మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట రహదారి భద్రతా చర్యలు

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డిజనవరి 13 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలపై కలెక్టర్ సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద గుర్తించిన అంశాలు, ప్రమాదాలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని, ఇందుకోసం అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సమగ్ర ప్రణాళికతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నేషనల్ హైవే--65లో గుర్తించిన జంక్షన్ల వద్ద సరిపడా లైటింగ్, సూచిక బోర్డులు, స్టడ్స్, బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఆదేశించారు. పెద్ద చెట్ల వల్ల లైటింగ్ స్పష్టంగా కనిపించని చోట్ల మున్సిపల్ కమిషనర్, డీపీఓ సహకారంతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలనిసూచించారు. అదేవిధంగా నేషనల్ హైవే--161పై ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ వద్ద సూచిక బోర్డులు, స్టడ్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు ప్రతిపాదిత ప్రాంతాల్లో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్స్ వాహనాలకు అవసరమైన పరికరాల కోసం ప్రతిపాదనలు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. అంబులెన్స్ డ్రైవర్లకు, ఎన్‌హెచ్ఏఐ అంబులెన్స్ డ్రైవర్లకు అత్యవసర వైద్య సేవలు, సీపీఆర్‌పై శిక్షణ అందించాలని ఆదేశించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు తదుపరి సమావేశానికి యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, డీఎం అండ్ హెచ్ఓ వసంత్ రావు, ఆర్డీవో రాజేందర్, జిల్లా రవాణా అధికారి అరుణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిమ్జ్, టీజీఐఐసి, ట్రిపుల్ ఆర్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ, రైతులకు మంజూరైన పరిహార అవార్డుల చెల్లింపుల వివరాలు, పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పురోగతి ,రైతులకు ఇంకా చెల్లించాల్సిన చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

## మండల మహిళ సమాఖ్య రివ్యూ సమావేశం

భిక్నూరు,జనవరి13 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూరు మండల కేంద్రంలో గల మహిళ సమాఖ్య భవనంలో సిబందితో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసినారు,ఈ సమావేశంలో ఏ,పీ,ఎం సాయిలు మాట్లాడుతు మండలంలో 20 గేదెలు శ్రీనిధి రుణాల ద్వారా ఇవ్వవలసిందిగా సీ,సీ,లను ఆదేశించారు,పి,ఎం,ఎఫ్,ఎం,ఈ ద్వారా 11 యూనిట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు, సంఘాల లావాదేవీలను ఎప్పటికప్పుడు సరిగా ఉండేలా చూడాలని సూచించారు,బ్యాంకు లింకేజీ 100% ప్రగతి సాధించిన సీ,సీ,లను అభినందించాడు,ఈ కార్యక్రమంలో సి,సి,లు బాలచంద్రం,వెంకటేశం,శ్రీనివాస్, స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

# దమ్మపేటలో సంక్రాంతి సందడి

-పిల్లల ముఖాల్లో చిరునవ్వులు నింపిన దారా యుగంధర్

దమ్మపేట, తెలంగాణ పత్రిక జనవరి 13

నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆర్యవైశ్య సంఘం సహకారంతో ఆయన ఆధ్వర్యంలో చిన్నారులకు భారీ స్థాయిలో పతంగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారుపండుగ అంటే కేవలం పెద్దలకే కాకుండా, చిన్నారులకు ఒక తీపి జ్ఞాపకంగా మిగలాలని భావించిన దారా యుగంధర్ గారు, స్వయంగా ముందుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని పలువురు చిన్నారులకు రంగురంగుల



పతంగులను పంపిణీ చేస్తూ, వారితో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సంప్రదాయ పండుగలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సంక్రాంతి వేళ పిల్లలు ఆకాశంలో పతంగులు ఎగురవేస్తూ పొందే ఆనందం వెలకట్టలేనిది, ఆ చిన్నారుల ముఖాల్లో ఆనందం చూడటమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న దారా యుగంధర్ పై స్థానికులు మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు ప్రశంసలు కురిపించారు. పండుగ పూట తమ పిల్లలకు పతంగులు పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు న్యాయవాది, వార్డ్ మెంబర్ భవాని కృష్ణ యాదవ్, రూప రాంబాబు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అడపా సాయి, గ్రామస్తులు మారం శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం..

-రోడ్డు భద్రత వారోత్సవాల్లో మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 13:(తెలంగాణ పత్రిక)

రహదారిపై ప్రయాణం చేసే సమయంలో రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేట గ్రామపంచాయతీ వద్ద మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అధికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను




ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బైక్ పై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపితే ప్రమాదాలకు గురవుతారని దానివల్ల కుటుంబం రోడ్డున పడుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, నాయకులు కిష్టయ్య, శివయ్య, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, వార్డు సభ్యులు, పోలీసు, హెల్త్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరంగనాథ--గోదాదేవి కళ్యాణ మహోత్సవం

- భక్తజన సందోహంతో కిటకిటలాడిన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం
- భజనలు కీర్తనలతో అలరించిన భక్తమండలి

ఆత్మకూరు, జనవరి 12: (తెలంగాణ పత్రిక):

ధర్మం--భక్తి సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకగా నిలిచిన ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం శ్రీరంగనాథ--గోదాదేవి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడి, ఆధ్యాత్మిక శోభతో అలరారింది. ఉదయం తొలుత గోదాదేవి 29వ, పాశురాల పఠణం, విష్ణు సహస్రనామం పారాయణం శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ ఆరుట్ల



మాధవమూర్తి ఆచార్యులు వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీరంగనాథ--గోదాదేవి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, పుష్పాలంకరణలు, మంగళవాయిద్యాల నాదం, మంత్రాల ధ్వనులతో ఆలయ ప్రాంగణమంతా భక్తిమయంగా మారింది. కళ్యాణాన్ని దర్శించుకునేందుకు మహిళలు, పిల్లలు సహా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కనులారా స్వామి వారి కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం భక్తులు తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర మాలదీక్ష దారులు, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ రాజు, మాజీ సర్పంచ్ పలకల మంజుల, శ్రీ వేణుగోపాల స్వామి భజన మండలి భక్తులు, మునుకుంట్ల సతీష్, పరికిరాల వాసు, టింగిలికారి సత్యనారాయణ, ఏరుకొండ రవీందర్ గౌడ్ ,నాగబండి శివప్రసాద్, పాపని రవీందర్, రూపదేవి, ఈశ్వర ప్రసాద్, ఉప్పునూతల శంకర్ జీ.మహిళా భక్తులు , భక్తులు పెద్ద పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో హెర్ యు ఎల్ యు కార్యక్రమం ప్రారంభోత్సవం జిల్లా వ్యాప్తంగా పది రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 13

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు,రవాణా,ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే హెరివ్-ఏలివ్-2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎరివ్వా ఎల్ యుకార్యక్రమాన్ని జిల్లాలో మంగళవారం నాడు సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా




జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల



గురించి వివరించారు.అనంతరం సుజాతనగర్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులు వారి ప్రస్తుత పరిస్థితిని అక్కడ పాల్గొన్న ప్రజలకు వివరించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,ప్రజలు,ప్రజా ప్రతినిధులు రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రైనీ ఆర్డీఓ మురళి,జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మి,ఎంఆర్ఓ కృష్ణ,మోటారు వాహనాల అధికారులు వెంకట రమణ,వెంకట పుల్లయ్య,వైద్యారోగ్య శాఖ అధికారులు,సీఐలు ప్రతాప్,శ్రీలక్ష్మి,వెంకటేశ్వర్లు,సుజాతనగర్ ఎస్సై రమాదేవి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# కట్టా గాంధీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

- మంచి ప్రజా నాయకుడిని కోల్పవడం బాధాకరం
-కట్టా పూర్ణ, కట్టా సుధీర్ ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక జనవరి 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ మృతి పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గాంధీ మరణ వార్త తెలియగానే వారి కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కమ్యూనిస్ట్ యోధుడుగా గాంధీ ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని భౌతికంగా మన మధ్య లేకపోయినా మధిర ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు. మధిర రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన మంచి ప్రజా నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దమ్మన్నపేటలో స్పెషల్ క్రికెట్ టోర్నమెంట్

-సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి స్పెషల్ గా గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హమీద్ వార్డ్ నెంబర్లు దేవయ్య వేణుగోపాల హనుమంత రెడ్డి వంగరాజు రెడ్డి ఆరుట్ల రాజిరెడ్డి మోహన్ రెడ్డి వివిధ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీరో బిల్ లబ్ధిదారులకు ప్రభుత్వ అభినందన పత్రాల పంపిణీ

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 13 తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా జీరో బిల్ పొందుతున్న లబ్ధిదారులను అభినందిస్తూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపల్ కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది జీరో బిల్ లబ్ధిదారులకు ప్రభుత్వం తరఫున ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. జిన్నారం ప్రాంతంలో మొత్తం 492 మంది లబ్ధిదారులకు ఈ అభినందన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వం తరఫున సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ రఫీక్, లైన్మెన్ ప్రశాంత్‌తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 13:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గం లోని వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ప్రథమ బహుమతి 10116లు, ద్వితీయ బహుమతి 7116లు, తృతీయ బహుమతి 5116, బహుమతి 3116, పంచమ బహుమతి 1116, ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం మహిళ కోలాటం ప్రదర్శనలు జరగనున్నట్లు తెలిపారు. కావున గ్రామ మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య, ఉపసర్పంచ్ పళ్ళ గోవర్ధన్, మాజీ సర్పంచ్ దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, వార్డు సభ్యురాలు పసుల శైలజ, గ్రామ పెద్దలు మొండి కత్తి కిరణ్ కుమార్, ఇంద్రపల్లి సతీష్, శీలం జగన్, బోర వెంకన్న, తరికుప్పల పవన్, సాయికుమార్, సతీష్, గోపి, తదితరులు ఉన్న పాల్గొన్నారు.



## క్రీడాకారులకు భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయం :దున్నా శ్రీనివాస్



నడిగూడెం జనవరి :13(తెలంగాణ పత్రిక)

నడిగూడెం మండల కేంద్రంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు నిర్వాహకులు వైవిఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడాకారులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో వైవిఆర్ ఫౌండేషన్ సభ్యులు ఎలుగూరి కిరణ్, ఏలుగూరి సతీష్, ఎలుగురి ఉపేందర్, కాసాని శీను, పల్లపు గోపాల్, ఎలుగూరి గోపి, వీరాచారి, గుంజ ఎల్లయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు గుండు మహీంద్రా ప్రసాద్, కాసాని గోపీనాథ్, నాగవరపు రామ, పీడీలు పాతకోట్ల ప్రకాష్, పల్లపు నాగేశ్వరరావు, పాతకోట్ల నాగరాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

## గుడుంబా అమ్మకం కేంద్రాలపై దాడులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 13.(తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు అలాగే మహబూబాబాద్ డిపి ఈ ఓ. బి కిరణ్ ల ఆదేశాల మేరకు, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని గూడూరు మండల కేంద్రంలోని, చంద్రుగూడెం లో నాటు సారాయి అమ్మకం కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఒక కేసు నమోదు చేసి, ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 6 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. వారి వివరములు వరుసగా స్వర్ణపు సుగుణ, దోమ స్వరూపలు. వారిరువురిని గూడూరు తహసిల్దారు నిమ్మతోట నాగ భవాని ఎదుట బైండోవర్ చేశారు. ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా నాటు సారా కేంద్రాల పై, నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారు చేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారాతయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటుసారా తయారీకి వాడే చెక్కర అలాగే ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన, నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి తెలిపారు.

## సంక్రాంతి.. గాలిపటాలతో జీవిత పాఠాలు నేర్పే పండగ

సంగారెడ్డి జనవరి 13 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి...



సంక్రాంతి పండుగ సూర్యుని గమనం ఆధారంగా జరుపుకుంటారు. రంగురంగుల గాలిపటాలు ఎగురవేస్తూ సూర్యునికి కృతజ్ఞతలు తెలియజేయడం ఈ పండుగలోని అంతరార్థం. గాలిపటాన్ని సమతుల్యంగా ఎగురవేసినట్లయితే జీవితంలోని ఉడుదుడుకులను, సమస్యలను సవాళ్లను ఎదుకోగలగాలి అని జీవిత పాఠాన్ని ఈ పండుగ నేర్పుతుంది. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు జీవితాన్ని అర్థం చేసుకునే ఒక మార్గం. ఇది ఒక రకమైతే రైతులకు సంక్రాంతి పండుగ అంటే అన్ని ధాన్యం రాశులు ఇంట్లోకి వచ్చినప్పుడే సంక్రాంతి పండుగ అని చేసుకుంటారు. కొన్ని పంటలు ఇంట్లోకి వస్తాయి కొన్ని పంటలు చేనుపై ఉండటం ఒకరకంగా సంక్రాంతి అంటే రైతులకు సూర్య భగవానుడే ఆధారంగా అని సూర్యుని అగమానం చేసుకుని బతకడమనేని అధ్యయనం తెలుపుతుంది పాలుంటప్పుడు సంక్రాంతి పండుగ గాలిపటాలతో జీవిత పాఠాలు నేర్పే పండుగగా మారుతుంది కాబట్టి అందరూ చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగరవేస్తారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సర్పంచ్ ను పరామర్శించిన... మడకం కుమారిఆంధ్రయ్య(సర్పంచ్)

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 13, తెలంగాణ పత్రిక.



అశ్వరావుపేట నియోజకవర్గం వినాయకపురం పంచాయితి ప్రెసిడెంట్(సర్పంచ్) కొవ్వాసి రాజుకి ఇటీవల కాలంలో ట్రాక్టర్ యాక్సిడెంట్ జరిగింది. వారి కాలు ఆపరేషన్ చేయించుకొని ఇంటికి రావడం జరిగింది. హాస్పిటల్ నుండి తిరిగి వచ్చిన సంగతి తెలుసుకున్నా ఆంధ్రయ్య వారి స్వగ్రామమైన దెబ్బతోగు గ్రామంకి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పండ్లు ఇచ్చి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ భరోసా ఇవ్వడం. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ మడకం కుమారిఆంధ్రయ్య కాంగ్రెస్ నాయకులు పరిటాల సందీప్ కుమార్,మడకం వీర్రాజు మరియు సవరం సుబ్బారావు ,పెద్దపూడి సత్యవతి పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం జనవరి 13 (తెలంగాణ పత్రిక ):-





రైతుల శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.మంగళవారం ఉదయం ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డివిజన్ రైతులకు సబ్సిడీ కింద మంజూరు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ రైతులను ఆర్థికంగా మోసం చేసిందని,సబ్సిడీ కింద రైతులకు అన్యాయం జరిగిందని,మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేశామని,సన్న వడ్లకు 500/- బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నామని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే పని చేస్తుందని చెప్పారు.రైతును రాజు గా చూడాలని కోరారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో రైతులు,రైతు కూలీలను ఆదుకుంటామని,రైతులు ఎక్కువగా ఉపయోగించే పరికరాలను అధికారులు సబ్సిడీ ఇవ్వాలని ఆదేశించారు.వ్యవసాయశీ అంటే ఒక పండుగ లాంటిదని రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సుజాత,పద్మజ,మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుక మధుసూదన్ రెడ్డి,గురునాథ్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర చారి వివిధ గ్రామాల సర్పంచ్ లు,మార్కెట్ కమిటీల డైరక్టర్లు,డివిజన్ కి సంబంధించిన వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రేస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు పట్టణ అభివృద్ధి జీర్ణించుకోలేకనే టీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

-కాంగ్రెస్ నేతల మండిపాటు

-"30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కాదా?"

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 13:







పెబ్బేరు పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక టీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. నిధులు పేపర్ కే పరిమితం అంటున్న టిఆర్ఎస్ నాయకులు నిర్మాణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని చూసి మాట్లాడవలసిందిగా మనవి. వనపర్తి నియోజకవర్గంలో "అభివృద్ధి అంటేనే మేఘారెడ్డి -- మేఘారెడ్డి అంటేనే అభివృద్ధి" అనే మాట ప్రజల నోళ్లలో నానుడిగా మారిందని వారు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 25 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని గెలిపించారని, ఆ స్పష్టమైన ప్రజాతీర్పును ఇప్పటికీ టీఆర్ఎస్ నాయకులు అంగీకరించలేకపోతున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేను ఏకవచనంతో సంబోధించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. వీధిలైట్లపై తప్పుడు ఆరోపణలు టపాడి ఫండ్ నుంచి వీధిలైట్ల కోసం రూ.20 లక్షలు కేటాయిస్తే పట్టణంలో చీకటి ఉండదని, రేపటి నుంచి ఆకాశంలో చుక్కలు కనిపించని, పెబ్బేరు పట్టణం కాంతివంతం అవుతుందని, టీఆర్ఎస్ నేతలు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. అభివృద్ధి పనులపై అబద్ధపు ప్రచారం చేయడం టీఆర్ఎస్కు తగదని హితవు పలికారు. వ్యక్తిగత దూషణలు ఖండనీయం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ భర్త చైర్మన్ ఎమ్మెల్యేపై వ్యక్తిగత దూషణలకు దిగడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని అన్నారు. ఎమ్మెల్యేను "పాలు అమ్ముకునే వాడు" అంటూ ఎగతాళి చేయడం రాజకీయ సంస్కారానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఉత్తంకుమార్ కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ భర్త నిర్మించిన ఇల్లు గ్రామ కంఠంలో అక్రమంగా నిర్మించబడిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. ముందుగా ఆ భూమిని మున్సిపాలిటీకి అప్పగించి నీతి, నిజాయతీలపై సందేశాలు ఇవ్వాలని సూచించారు. ఎస్సీ కాలనీలో అభివృద్ధి జరగలేదన్న ఆరోపణలు నిరాధారమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కాలనీలో 17 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించిందని, లబ్ధిదారులు బిల్లులు కూడా పొందుతున్నారని తెలిపారు. పార్టీకి అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీలు అందించామని చెప్పారు. గండికోట గుట్ట తొలగింపుతో ప్రమాదం ప్రభుత్వ ఆసుపత్రి బేస్మెంట్ నింపడానికి మట్టి లేదని అధికారులు ఇబ్బంది పడుతున్న సమయంలో, మాజీ ఛైర్పర్సన్ భర్త తన జేసీబీలు, టిప్పర్లతో గండికోట గుట్టలో సగభాగాన్ని తొలగించారని ఆరోపించారు. వరదల సమయంలో కాలనీకి రక్షణగా నిలిచే గుట్టను తొలగించడం భవిష్యత్తులో ప్రమాదకరమని హెచ్చరించారు. అంబేద్కర్ పార్కు నిధులపై ఆరోపణలు అంబేద్కర్ పార్కు నిర్మాణాన్ని రూ.30 లక్షల్లో పూర్తిచేయాల్సి ఉండగా రూ.80 లక్షలకు పెంచి రూ.50 లక్షలు దోచుకున్నారనే ఆరోపణలు చేశారు, ఎవరు ఎస్సీలకు అన్యాయం చేశారు ప్రజలు చూస్తున్నారని అన్నారు. విజయవర్ధన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే మేఘారెడ్డి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. సీసీ రోడ్లకు రూ.6 కోట్లు డ్రైనేజీకి రూ.5 కోట్లు పార్కు అభివృద్ధికి రూ.1 కోటి, డబుల్ బెడ్రూమ్ కాలనీలో సీసీ రోడ్లకు రూ.2.50 కోట్లు, రెండు జంక్షన్ల అభివృద్ధికి రూ.50 లక్షలు నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. సంత భూములపై టీఆర్ఎస్ మోసం సంత భూముల విషయంలో టీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. 12 ఎకరాలు 20 గుంటల భూమిని అధికారికంగా మున్సిపాలిటీ పేరుపై చేయకుండా, 18 ఎకరాలు కబ్జా చేయాలనే దురుద్దేశంతో ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాటలతో కాదు, చేతలతో సంతను తీసుకొస్తుందని ఈ సందర్భంగా అన్నారు. 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి చారిత్రాత్మక నిర్ణయం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, పెబ్బేరు పట్టణానికి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. హైవేపై ఉన్న పట్టణానికి ఆసుపత్రి అవసరాన్ని గుర్తించి మంజూరు చేయించామని, పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రూ.6 కోట్ల సీసీ రోడ్ల నిధులు 12 వార్డులకు వార్డ్‌వైజ్‌గా ఒక్కొక్కదానికి రూ.50 లక్షలు, రూ.5 కోట్ల డ్రైనేజీ నిధులు వార్డుకు రూ.40 లక్షల చొప్పున ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, గతంలో టీఆర్ఎస్ చేసిన అన్యాయాలపై విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. జిల్లా యువజన మాజీ అధ్యక్షుడు గంధం రంజిత్ కుమార్ మాట్లాడుతూ, "డిగ్రీ కూడా పాస్ కాని నాయకుడు పట్టా పాస్‌బుక్ చేయించానని చెప్పడం హాస్యాస్పదం. నాకు పట్టా పాస్‌బుక్ నేనే ప్రభుత్వ అధికారుల ద్వారా చేయించుకున్నాను. ఎమ్మెల్యేను ఏకవచనంతో పిలిచే స్థాయి మీకు లేదు" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గుండుబావి ప్రాంతంలో 180 మందికి చెందాల్సిన భూముల్లో కేవలం 70 మందికే పట్టాలు చేయించి, మిగిలినదంతా తామే చేయించినట్టు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో పెబ్బేరు పట్టణ రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా యువజన అధ్యక్షుడు గంధం రంజిత్ కుమార్, వార్డు ఇంచార్జులు వినయ్, అక్కమ్మ, కాంగ్రెస్ నాయకులు రమణ, ఉత్తమ్ కుమార్, దయాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరేష్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీ పైన అవగాహన సదస్సులు

- జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి.

కామారెడ్డి , జనవరి 13 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )

కామారెడ్డి నియోజకవర్గంలోని ఉగ్రవాయి గ్రామంలో ఆరైవ్-ఆలైవ్ అవగాహన కార్యక్రమం జిల్లా పోలీసు అధికారులు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో 'సురక్షితంగా గమ్యాన్ని చేరండి ఆరైవ్ - ఆలైవ్ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించింది. ఈ అవగాహనా కార్యక్రమం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. రాజేష్ చంద్ర నేతృత్వంలో పోలీస్ కళాబృందం ద్వారా సాగింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించరాదని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించేప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనం నడపరాదని, అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని విస్తృతంగా అవగాహన కల్పించారు.



**చిన్న పొరపాటుతో పెద్ద నష్టం**

కార్యక్రమంలో ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి మాట్లాడుతూ చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని, ఒక్క ప్రమాదం వల్ల కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణం చేసి గమ్యాన్ని చేరాలని, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎస్పీ రాజేష్ చంద్ర ప్రజలను కోరారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీ సాయిలు మాటలు, పాటల ద్వారా రోడ్డు భద్రత సందేశాలను ఆకట్టుకునేలా ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, ఎస్ఐలు రంజిత్, భువనేశ్వర్, ఎంవీఐ జే. శ్రీనివాస్, అసిస్టెంట్ ఎంవీఐ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాయి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కౌసల్య కాలనీలో కోర్టు ధిక్కారం

- అక్రమ భవనంపై తక్షణ చర్యలు తీసుకోవాలి
- ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాల





కుత్బుల్లాపూర్, జనవరి 13 (తెలంగాణ పత్రిక) :

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కౌసల్య కాలనీలో అక్రమ నిర్మాణదారులు న్యాయస్థానాల ఆదేశాలను, చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ దందాలు కొనసాగిస్తున్నారని ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాల ఆరోపించారు. కోర్టు పరిధిలో కేసు విచారణ కొనసాగుతున్నప్పటికీ, కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ అక్రమ భవనాన్ని అద్దెకిచ్చి వ్యాపారాలు సాగించడం చట్టానికి అవమానమని పేర్కొన్నారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)ను కలిసి రమణి మాల్యాల కౌసల్య కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజాంపేట్ సర్వే నెంబర్ 309 (ఇంటి నెంబర్: 1-68/1), బాచుపల్లి కౌసల్య కాలనీలో 110 గజాల విస్తీర్ణంలో ఎటువంటి మున్సిపల్ అనుమతులు లేకుండా 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి ఐదు అంతస్తుల భవనం నిర్మించారని తెలిపారు. ఈ అక్రమ భవన నిర్మాణంపై 06-12-2024 తేదీ నుండి కోర్టులో కేసు విచారణ కొనసాగుతున్నప్పటికీ, భవన యజమాని కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా భవనాన్ని వాల్మీకి ఓల్డ్ ఏజ్ హోం, బేబీ కేర్ హాస్పిటల్‌కు అద్దెకిచ్చి దందాలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అక్రమ నిర్మాణం పై కోర్టు విచారణ కొనసాగుతున్న సమయంలో భవనాన్ని వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టరీత్యా నేరమని ఆమె స్పష్టం చేశారు. భవనం యజమాని నెలకు సుమారు రూ.1 లక్ష అద్దె వసూలు చేస్తూ ప్రజా భద్రతను, చట్టాన్ని బహిరంగంగా అవహేళన చేస్తున్నారని అన్నారు. కోర్టు వివాదంలో ఉన్న భవనంలో హాస్పిటల్, ఓల్డ్ ఏజ్ హోం నిర్వహించడం ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని, ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అక్రమ భవనంలో కొనసాగుతున్న బేబీ కేర్ హాస్పిటల్, ఓల్డ్ ఏజ్ హోంకు సంబంధించిన అన్ని ట్రేడ్ లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవనాన్ని అద్దెకిచ్చిన భవన యజమానికి నోటీసులు జారీ చేసి, హాస్పిటల్‌ను వెంటనే ఖాళీ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే హాస్పిటల్ నిర్వహిస్తున్న డాక్టర్‌కు సంబంధించిన ట్రేడ్ లైసెన్సులు కూడా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆదేశాలను గౌరవించకుండా, చట్టం మీద భయం లేకుండా వ్యవహరిస్తున్న అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా సంఘాల తరఫున పోరాటాలు చేపడతామని రమణి మాల్యాల హెచ్చరించారు. ప్రజల భద్రత, న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ధ్యేయంగా

- చిన్న నిర్లక్ష్యం కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచుతుంది.
- కళ్లకు కట్టినట్లుగా బాధను వివరించిన తల్లిదండ్రులు.
- "Arrive Alive" ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలి.
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



వెల్దుర్తి మండల ప్రతినిధి,జనవరి 13 (తెలంగాణ పత్రిక):

దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ గారి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా (అరైవ్ అలైవ్) అనే వినూతన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఘనంగా ప్రారంభమైంది. జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, తొలి రోజు కూల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతనశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పాల్గొని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్టు వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో బాధ్యతాయుతమైన వాహన వినియోగం పై అవగాహన పెంపొందించి, ప్రమాదాల ను తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నినాదంగా మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, అదే గ్రామానికి చెందిన 25 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనను ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో వివరిస్తూ, ఆ విషాదాన్ని కళ్లకు కట్టినట్లుగా గ్రామస్తులకు తెలియ జేశారు. ఈ సంఘటన అక్కడి వారందరినీ చలింపజేసి, రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేసింది. చివరగా గ్రామస్థులతో రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఏఎంవీఐ శ్రీనివాస రావు, కూల్చారం ఎస్సై అహమ్మద్ మోహినొద్దీన్, గ్రామ సర్పంచ్ దయాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శకంగా జనసేన అడుగు

- యువత అన్ని రంగాలలో రానిచ్చేలా పాలన



తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి -13-2025

జగిత్యాల జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ బేక్కం జనార్దన్ మరియు జగిత్యాల పట్టణ అధ్యక్షులు చింత సుదీర్ సారంగాపూర్ జనసేన పార్టీ నాయకులు ఆకుల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జెర్సీల పంపిణీ, జగిత్యాల లక్ష్మీపూర్ క్రికెట్ టీమ్ తరపున జనసేన క్రికెట్ జెర్సీలను అందచేయడం జరిగింది. యువత కు ఎల్లవేళలా వెన్నుముకగా ఉంటూ, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న జనసేన నాయకులకు మరియు మన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. లక్ష్మీపూర్ క్రికెట్ యూత్ సభ్యుల తరపున జనసేన పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు. గోపాల్రావ్‌పేట్ గ్రామంలో,నవయుగ న్యూ నవోదయ యువత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 38వ వార్షిక క్రికెట్ టోర్నమెంట్ (గ్రేస్ బాల్ / లెదర్ బాల్)కు జగిత్యాల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెక్కం జనార్ధన్, చింత సుధీర్ ఆధ్వర్యంలో మరియు జగిత్యాల సారంగాపూర్ జనసేన నాయకులు ఆకుల వెంకటేష్ గౌడ్ నాయకత్వంలో లక్ష్మీపూర్ క్రికెట్ టీమ్ తరపున జనసేన క్రికెట్ జెర్సీలను అందించి యువతకు ఎల్లవేళలా వెన్నుముకగా నిలుస్తూ, వారిని క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న జనసేన నాయకులకు మరియు మన జనసేనాని పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలిపిన క్రికెట్ యూత్ సభ్యులు, మాలో జనసేన ప్రోత్సహం వాళ్ళ మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని అందించింది అని జనసేనాని కి మరోక్కసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడాకారులకు భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయం

- దున్నా శ్రీనివాస్.



నడిగూడెం జనవరి :13 (తెలంగాణ పత్రిక)

నడిగూడెం మండల కేంద్రంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు నిర్వాహకులు వైవిఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడాకారులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో వైవిఆర్ ఫౌండేషన్ సభ్యులు ఎలుగూరి కిరణ్, ఏలుగూరి సతీష్, ఎలుగురి ఉపేందర్, కాసాని శీను, పల్లపు గోపాల్, ఎలుగూరి గోపి, వీరాచారి, గుంజ ఎల్లయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు గుండు మహీంద్రా ప్రసాద్, కాసాని గోపీనాథ్, నాగవరపు రామ, పీడీలు పాతకోట్ల ప్రకాష్, పల్లపు నాగేశ్వరరావు, పాతకోట్ల నాగరాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా అవగాహన

- ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల సూచనలు



ఆత్మకూర్: జనవరి 13, (తెలంగాణ పత్రిక):

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆత్మకూరులో సీఐ సంతోష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి "అరైవ్ అండ్ లైమ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, మైనర్లు డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే నష్టాలు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ లేకుండా కార్లు నడపడం, ట్రిపుల్ రైడింగ్, వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి అంశాలపై ప్రజలకు స్పష్టంగా పోలీసులు వివరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు అనాథలవుతున్నాయని, ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం బాధగా మారుతుందని పోలీసులు హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రాణ రక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రమాదాల నివారణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ సంతోష్ పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమం



జుక్కల్ నియోజకవర్గం/ తెలంగాణ పత్రిక జనవరి 13

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిజాంసాగర్ మండలంలోని మంగళూరులో గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రుతిలయ మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలుగా నట్టల నివారణ మందులను అందజేస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, పశుపోషణ పై ఆధారపడిన రైతులకు ఆర్థిక లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. పశువులను క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించి, అవసరమైన టీకాలు వేయించుకోవాలని పశుపాలకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, పశుపాలకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 50వ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఆఫ్సర్ పాషా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.




తెలంగాణ పత్రిక జనవరి 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఈరోజు సంక్రాంతి పండుగ సందర్భంగా 50వ డివిజన్లో చిన్నారులకు పతంగులు పంచి శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతు చైనా ధరమ్ వాడదు, ఓపెన్ గ్రౌండ్స్ లో ఎగారావేయాలి అని జాగ్రత్తలు చేపడు భోగి మంటలు, బొమ్మల కొలువు పిండివంటల తో అందరూ కలిసి పండుగ జరుపుకోవాలని సయ్యద్ ఆఫ్సర్ పాషా కోరుకున్నాడు.

## రాంపూర్ గ్రామ సర్పంచ్ నీ సన్మానించిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి

తెలంగాణ పత్రిక :జనవరి.13 బోధన్ మండలం:



నిజామాబాద్ నందు.మంగళవారం రోజున న్యూ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లాలోని పలు గ్రామాల మాలల సర్పంచ్, ఉప సర్పంచ్ ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శిక్షణ ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బోధన్ మండల రాంపూర్ గ్రామా సర్పంచ్ డోలే సాయికుమార్ నీ శాలువతో ఘనంగా న్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, శిక్షణ ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మాలలు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధోరించి, ముందుకు కొనసాగాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామ సర్పంచ్ డోలే సాయికుమార్ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్త, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు చొక్కాశీ దేవి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపాలిటీ ఓటర్ల తుది జాబితాలో అవకతవకల పై చర్యలు తీసుకోవాలి

- బిఎస్పీ పట్టణ అధ్యక్షులు షైక్ మహ్మద్

తెలంగాణ పత్రిక :జనవరి.13 బోధన్ మండలం:



బోధన్ పట్టణంలోని 38వార్డులలో ఓటర్ జాబితాలో అనేక తప్పులు ఉన్నాయని మంగళవారం రోజున బహుజన సమాజ్ పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు షైక్ మొహమ్మద్ ఆధ్వర్యం లో బోధన్ మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నిన్న బోధన్ మున్సిపల్ కమీషనర్ విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా లో ఒకే పేరుతో రెండు ఓటర్ కార్డులు, చనిపోయిన వారివి జాబితా నుండి తొలగించలేదని ఒక వార్డు కు చెందిన వ్యక్తి మరొక వార్డులో చేర్చడం జరిగిందని వాటిని తొలగించి మళ్ళీ తుది ఓటర్ జాబితాను విడుదల చేయాలని లేని యెడల బిఎస్పీ పార్టీ నుండి ఆందోళన కార్యక్రమం చెపడతమని అన్నారు.ఈ కార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ బోధన్ అసెంబ్లీ అధ్యక్షులు దాడి రమేష్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి ఉపసర్పంచ్‌కు మంత్రి సన్మానం.



తెలంగాణ పత్రిక :జనవరి.13 బోధన్ మండలం:

నిజామాబాద్ జిల్లాలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో మాల సర్పంచ్, ఉప సర్పంచ్‌ల్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి ఉపసర్పంచ్ మచ్చూరి గంగాధర్ ను రాష్ట్ర కార్మిక శిక్షణ ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, శిక్షణ ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మాలలు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధోరించి, ముందుకు కొనసాగాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మచ్చూరి గంగాధర్ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు చొక్కాశీ దేవి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పరిష్కరణ దిశగా పాలకవర్గం



భిక్కనూరు,జనవరి13 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలోని 12వ వార్డు మసులవాడలో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని కొత్త మోటర్ ను దించడం జరిగింది, దీని ద్వారా ఆవార్డు పరిధిలోని ప్రజలకు త్రాగునీటి సమస్యను పరిష్కరించడమైనది,తద్వారా ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తపరిచారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరి సాయిగౌడ్,ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి,వార్డ్ సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి,బుడ్డ సత్తయ్య,నట్ట లింగం,గజ్జివెల్లి మాధవరెడ్డి, కంతి నర్సింలు,పిల్లి బాబు, ఈరా స్వామి, నాలికి రాకేష్, అనిల్ కుమార్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మండల మహిళ సమాఖ్య రివ్యూ సమావేశం



భిక్కనూరు,జనవరి13 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండల కేంద్రంలో గల మహిళ సమాఖ్య భవనంలో సిబందితో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసినారు,ఈ సమావేశంలో ఏ,పీ,ఎం సాయిలు మాట్లాడుతు మండలంలో 20 గేదెలు శ్రీనిధి రుణాల ద్వారా ఇవ్వవలసిందిగా సీ,సీ,లను ఆదేశించారు,పి,ఎం,ఎఫ్,ఎం,ఈ ద్వారా 11 యూనిట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు, సంఘాల లావాదేవీలను ఎప్పటికప్పుడు సరిగా ఉండేలా చూడాలని సూచించారు,బ్యాంకు లింకేజీ 100% ప్రగతి సాధించిన సీ,సీ,లను అభినందించారు, ఈ కార్యక్రమంలో సి,సి,లు బాలచంద్రం, వెంకటేశం, శ్రీనివాస్, స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జనవరి 13 తెలంగాణ పత్రిక

ఈ నెల 16వ తేదీన నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి బహిరంగ సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక, టెంట్, తగిన సంఖ్యలో కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు అవసరమైన త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సభకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఏర్పాట్ల



పరిశీలనలో అదనపు ఎస్పీ సాయికిరణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు

- బీఆర్ఎస్ నేతల పై మంత్రి పొంగులేటి ధ్వజం
- సత్తుపల్లిలో 81 మంది నూతన సర్పంచులకు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక జనవరి 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గులాబీ నేతలకు మైండ్ బ్లాక్ అయ్యింది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చి నట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క



కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తల ందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

**మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి!**

గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్న హెచ్చరికలు ప్రజల



ముందు సాగవు. గతంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజనను సరిచేసి, శాస్త్రీయంగా తీర్చిదిదు ్తామని స్పష్టం చేశారు. రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను పొట్టలో పెట్టుకుని కాపాడు కుంటామని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఈ విజయానికి నాంది అని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ పైన అవగహన సదస్సులు

- జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి.

కామారెడ్డి, జనవరి 13 తెలంగాణ పత్రిక టౌన్ ప్రతినిధి

కామారెడ్డి నియోజకవర్గంలోని ఉగ్రవాయి గ్రామంలో ఆరైవ్-ఆలైవ్ అవగాహన కార్యక్రమం జిల్లా పోలీసు అధికారులు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో 'సురక్షితంగా గమ్యాన్ని చేరండి ఆరైవ్ - ఆలైవ్ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించింది. ఈ అవగాహనా కార్యక్రమం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర నేతృత్వంలో పోలీస్ కళా బృందం ద్వారా సాగింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్



వినియోగించరాదని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించేప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనం నడపరాదని, అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని విస్తృతంగా అవగాహన కల్పించారు.

**చిన్న పొరపాటుతో పెద్ద నష్టం**

కార్యక్రమంలో ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి మాట్లాడుతూ ., చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని, ఒక్క ప్రమాదం వల్ల కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రయాణం చేసి గమ్యాన్ని చేరాలని, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎస్పీ రాజేష్ చంద్ర ప్రజలను కోరారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషరావు, పీసీ సాయిలు మాటలు, పాటల ద్వారా రోడ్డు భద్రత సందేశాలను ఆకట్టుకునేలా ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సీఐ రామన్, ఎస్ఐలు రంజిత్, భువనేశ్వర్, ఎంవీఐ జే. శ్రీనివాస్, అసిస్టెంట్ ఎంవీఐ తదితరులు పాల్గొన్నారు. ఉగ్రవాయి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భోగి రోజున ఈ ముగ్గులు వేస్తే లక్ష్మీదేవి ఇంట్లోకి వస్తుందని నమ్మకం

సంగారెడ్డి జనవరి 13 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

తెలుగు సంప్రదాయాల్లో భోగి పండుగకు ప్రత్యేక స్థానం ఉంది సంక్రాంతి సంబరాల్లో తొలి రోజైన భోగి రోజున ఇంటిముందు రథం, సిరి ధాన్యాలు, పొంగలి కుండా చెరుకు గడలు, లక్ష్మీ పాదాలు, గొబ్బెమ్మల వంటి ప్రత్యేక ముగ్గులు వేయడం శుభప్రద మని పురాణాలు, జ్యోతిష్యులు చెబుతున్నారు. రథం ముగ్గ సూర్యుడిని ఆహ్వానించడానికి, పనిచేస్తుంది. సిరిధాన్యాల ముగ్గ పంటల సమృద్ధికి పంటలు బాగా పండాలని పనిచేస్తుంది. పొంగలి కుండా చెరుకు గడల ముగ్గ, జీవితాంతం మధురంగా ఉండాలని జీవితంలోకి మంచి అనుభవాలు మరి మధురంగా ఉండటానికి లక్ష్మీ పాదాల ముగ్గ, ధన, ధాన్యాల సమృద్ధికి గొబ్బెమ్మల ముగ్గులు పండుగ శోభను పెంచడానికి సూచికలు. ఇలాంటి ముగ్గులు వేస్తూ ప్రతి వాకిళ్లలో ఉన్నటువంటి ఈ ముగ్గులు గొబ్బెమ్మలు పెట్టడం ఆనవాయితీగా వస్తున్నటువంటి సంక్రాంతి మకర సంక్రాంతి అంటారు కాబట్టి మకర సంక్రాంతికి ముందు రోజు భోగి పండుగను చేసుకునేవారు ఈ




యొక్క బోగిని జరుపుకుంటారు. ఇలాంటప్పుడు ప్రజల్లో ఉన్నటువంటి నమ్మకం ఈ రోజున ఈ ముగ్గులు వేస్తే లక్ష్మీదేవి వస్తుందని నమ్మకంతో సిరి ధాన్యాల చెరుకు గడలు ధాన్యాలు వాకిట్లో వేసి మరి ఇంటిపై కూడా వేస్తారు. ఇలాంటి వేస్తే సిరిసంపదలు కలిగి బాగుంటామని వ్యవసాయదారుల నమ్మకం.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/01/26**

స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు మాల మల్లికార్జున ఆధ్వర్యంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోఏర్పాటు చేసిన వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత నవ యుగ పురుషుడు భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహానుభావుడు స్వామి వివేకానంద అయితే పట్టణంలో గత 2007 సంవత్సరం నుండి స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలతో పాటు



విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి పురస్కారం అవార్డు పేరిట బహుమతుల ప్రధానోత్సవం మరియు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అలాగే కొన్ని సంవత్సరాలుగా మొక్కలు నాటి కార్యక్రమాలు కావచ్చు కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ సేవా కార్యక్రమాలు చేయడం అంతేకాకుండా క్రీడాకారులకు తమ వంతు సహాయంగా ప్రతి సంవత్సరం జరిగే క్రికెట్ టోర్నమెంట్‌కు అన్ని రకాలుగా దాతల సహకారంతో ముందుకు వెళ్తున్నాం అంతేకాకుండా ఒక ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని స్వామి వివేకానంద యూత్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహేంద్ర,అయిజ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు దిల్ రాజు,ప్రకాష్, రవి, వెంకటేష్, ప్రశాంత్, అశోక్, శివ, నరేందర్ రెడ్డి మరియు స్వామి వివేకానంద యూత్ పట్టణ అధ్యక్షుడు మునిస్వామి, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పేదలకు విద్య వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత
- రైతు సంక్షేమ పథకాలను రైతులు వినియోగించుకోవాలి
- సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గణపురం గ్రామంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన
- ఆత్మహత్య చేసుకున్న రైతుతో పాటు,గుండె పోటుతో మరణించిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి
- రూ.మూడు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత

**నంగునూరు, జనవరి 13( తెలంగాణ పత్రిక):**

పేదలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఎల్ల రాజిరెడ్డి (50), గణపురం రాములు(45) కుటుంబాలను సోమవారం రాత్రి పరామర్శించారు. రెండు కుటుంబాలకు రూ.మూడు లక్షల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పుల బాధ భరించలేక ఘనపురం గ్రామంలో ఎల్ల రాజిరెడ్డి మృతి చెందిన విషయం పత్రికల్లో చదివి బాధ



పడినట్లు తెలిపారు. బాధ్యత గల మంత్రిగా రాజిరెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చేందుకు వచ్చినట్లు తెలిపారురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసని, ఇలాంటి ఘటనలు చాలా బాధాకరమని అన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక, వ్యవసాయంతో పాటు తనకు వీలయ్యే వ్యాపారం ప్రారంభించి రాజిరెడ్డి అప్పుల పాలయ్యారని తెలిసి హృదయం కలిచి వేసిందని చెప్పారు. రాజిరెడ్డి భార్య వేదన తీర్చలేనిదన్నారు. రాజిరెడ్డి కుమారుని అర్హతలు తగినవిధంగా ఏదైనా కంపెనీలో ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. తాను వ్యక్తిగతంగా సాయం చేయడమే కాక రైతు బీమా కింద కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నదని, రైతులకు అవసరమైన రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతుల కష్టసుఖాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో తాను వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు తోడుగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఇదే గ్రామంలో చిన్న వయసులోనే ఘనపురం రాములు గుండె పోటుతో మరణించడం బాధాకరమన్నారు. వీరి కుటుంబానికి వ్యక్తిగతంగా సాయం అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంతో పాటు, పేదలకు విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని కోరారు. పేదలకు ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.అయిదు లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కోసం కింద వైద్యం కోసం మంత్రి సహాయ నిధి నుంచి రూ.600 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వైద్యం చేయించుకునే స్థోమత లేని పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే 24 గంటల్లోగా రూ.మూడు లక్షల వరకు ఎన్వోసీ జారీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలు దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ సీ సీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెలికాని యాదగిరి, కరెడ్ల వెంకట్ రెడ్డి, పంగ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 24వ డివిజన్‌లో తప్పిదాలను సమీక్షించాలి

- రామగుండం కార్పొరేషన్ 24వ డివిజన్ రిజర్వేషన్ కేటాయింపులో అక్రమాల పై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 13 ( తెలంగాణ పత్రిక )**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో ఇంటింటి సర్వే నిర్వహించలేదని, ఎన్టీపీసీ ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది కొత్త ఓటర్లును జాబితాలో చేర్చలేదు. బదిలీ ఐన అనేక ఉద్యోగుల కుటుంబాలను తొలగించలేదంటూ, మొత్తంగా ఓటరు జాబితా వాస్తవ పర్యిస్థితిని ప్రతిబించటం లేదంటూ ఆయా వార్డు ప్రజలు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితాతోనే 24వ డివిజన్‌లో రిజర్వేషన్ కేటాయింపులు చేపడుతున్నారని వారు వాపోయారు. ఎన్నికల సంఘం నియామావళి ప్రకారం రొటేషన్ పద్దతికి అనుగుణంగా రిజర్వేషన్ సరిచేసేలా, తక్షణమే సమీక్షించాలన్నారు. 2014లో ఒక డివిజన్‌ను 47, 48 అనే రెండు డివిజన్‌లుగా విభజించారు, ఈ రెండింటినీ జనరల్‌కు కేటాయించారు. 2020లో ఈ రెండు డివిజన్‌లను కలిపి 24వ డివిజన్‌గా మార్చి, మళ్లీ జనరల్‌కు కేటాయించారని, ఒక




డివిజన్‌ను అనేక సార్లు 'రిజర్వేషన్ లేని మహిళలకు' కేటాయించడం చట్టవిరుద్ధమంటూ, తక్షణమే ఉన్నాతాధికారులు స్పందించాలంటూ పి.హరికృష్ణయాదవ్, నేత్ర, మధు,జీవన్, రవి, తరుణ్, అభిలాష్ రితేష్ రెడ్డి తదితరులు కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు.

# గోపన్‌పల్లి తండాలో ఘనంగా జాతీయ రోడ్డు భద్రతా మాసం అవగాహన కార్యక్రమం

- అర్రివ్ అలైవ్ 2026'తో రోడ్డు భద్రత పై ప్రజలకు విస్తృత అవగాహన
- అవగాహన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
- పల్లపు సురేందర్, ప్రజలతో ఇంటరాక్షన్

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 13,(తెలంగాణ పత్రిక)**

జాతీయ రోడ్డు భద్రతా మాసం 2026 సందర్భంగా గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో గోపన్‌పల్లి తండాలో 'అర్రివ్ అలైవ్ 2026, అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిన అవసరం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలను




ట్రాఫిక్ అధికారులు వివరించారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, ప్రతి ఒక్కరి బాధ్యతాయుత ప్రవర్తనతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని వారు తెలిపారు. యువత భద్రతే లక్ష్యం పల్లపు సురేందర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు సురేందర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేగం, నిర్లక్ష్యం ప్రాణాంతకమవుతాయని హెచ్చరించారు. ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా ట్రాఫిక్ పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ట్రాఫిక్ అధికారులు కీలక సూచనలు ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సురేఖ, గచ్చిబౌలి పోలీస్ ఇన్‌స్పెక్టర్ బాలరాజు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని రోడ్డు భద్రతకు సంబంధించిన విలువైన సూచనలు అందించారు. ప్రమాదాల నివారణకు చట్టాల కంటే ముందుగా స్వీయ నియంత్రణ అవసరమని వారు ప్రజలకు సూచించారు. భారీగా పాల్గొన్న ప్రజలు ఈ కార్యక్రమంలో గోపన్‌పల్లి తండా స్థానికులు, యువత, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో మరింత స్పష్టత ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు..

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**తెలంగాణ పత్రిక జనవరి 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**



భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులతో పండుగ సంబరాలు వెల్లివిరియాలని, ప్రజలంతా ఆనందాన్ని పంచుకుంటూ ఈ పర్వదినాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడి పంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో భోగభాగ్యాలు పొందాలని కోరుకున్నారు. సాంప్రదాయ పూజలు, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపు కుంటూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సమృద్ధి నిండాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ నామ తన శుభాకాంక్షలను తెలిపారు.

## బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)13/01/26**

ఇటీవల నూతనంగా ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికైన కృష్ణ సాగర్‌ను సన్మానించిన డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఈరోజు బిచుపల్లి ఆంజనేయ స్వామి నీ తెలంగాణ రాష్ట్ర మాజీ స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, ఎర్రవల్లి నూతన సర్పంచ్ కృష్ణ సాగర్ గారితో కలసి స్వామి వారిని దర్శించుకొని, ఆలయ అర్చకుల చేత తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఎర్రవల్లి సర్పంచ్ గా విజయం సాధించిన కృష్ణ సాగర్ గారిని డాక్టర్ ఆంజనేయ గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు , తదితరులు పాల్గొన్నారు

## పూదరి మహేందర్‌కి కాంగ్రెస్ టికెట్ ఖరారు

- ప్రకటించిన ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 13 ( తెలంగాణ పత్రిక )**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని, 11వ వార్డు నుంచి పూదరి మహేందర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల బరిలో నిలుస్తారని, అతడిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఎమ్మెల్యే వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళకు రిజర్వ్ ఐతే పూదరి మహేందర్ భార్య నిలబడుతారంటూ పూదరి మహేందర్ ఫ్యామిలీకి టిక్కెట్ ఖరారు చేశారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నూగిళ్ల మల్లయ్య, బండారి రాంమూర్తి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఏసిపి శ్రీనివాస్

**తెలంగాణ పత్రిక :జనవరి.13 బోధన్ మండలం:**




బోధన్ పట్టణ (ఏసిపి) శ్రీనివాస్ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ందరికీ భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఊళ్లకు వెళ్లే వారు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల పోలీసులు ఆ ప్రాంతాల్లో గస్తీ (పెట్రోలింగ్) పెంచి దొంగతనాల నియంత్రణకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అదేవిధంగా ఇంట్లో నగదు, విలువైన ఆభరణాలు ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలని, వీలైతే సిసి (సీసీ) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిషేధిత చైనా మాంజతో గాలిపటాలు ఎగర వేయకూడదని ప్రమాదకరమైన చైనా మాంజాను వాడకూడదని, అమ్ముతున్న వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక పట్టణ ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని తెలిపారు.

## ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

**– మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 13



మకరరాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండి సుఖశాంతులతో జీవించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఈ పండగలను జరుపుకోవాలన్నారు. ప్రధానంగా ఈ పండగ సందర్భంగా బోగిమంటలు, పతంగులు ఎగురవేసే ప్రతి ఒకరు జాగ్రత్తలు, నిబంధనలు పాటించాలని సూచించారు.

## పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు వరుసగా ఐదు రోజుల సెలవులు.

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 13 ( తెలంగాణ పత్రిక)

భోగి, సంక్రాంతి కనుమ పండుగలు బుధవారం గురువారం శుక్రవారం శని, ఆదివారాలు పత్తి క్రయవిక్రయాలకు సెలవులు ఉన్నందువలన తేదీ 14 జనవరి 2026 నుండి 18 జనవరి 2026 వరకు పెద్దపల్లి మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోలు క్రయవిక్రయాలకు సెలవులు ఉంటాయి.కావున రైతులు గమనించగలరు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ తిరిగి సోమవారం రోజున 19 జనవరి 2026 రోజున పునః ప్రారంభమగును.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రానికి 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 13 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ కలిసి పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక పాఠశాలలో 25 కేజీల బియ్యం, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు పండ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ యొక్క విద్యార్థులు చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యత వహించడంలో ముందున్నారని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ఎంతో కొంత సమాజానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి స్వాతి, ఏవో సురేష్, రాజు రెడ్డి చొప్పర వంశీ, స్వాతి, సోఫియా, శ్రీనివాస్, సంగీత, దినేష్, సుచరిత, మానస, అనూష, శైలజ, కావ్య, లావణ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేందర్, లవన్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి.

**– జగిత్యాల రూరల్ ఎస్సై ఉమా సాగర్**




తెలంగాణ పత్రిక జనవరి 13 జగిత్యాల జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై ఉమా సాగర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా టి ఆర్ నగర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉమాసాగర్ మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఖచ్చితంగా యూనిఫామ్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని కచ్చితంగా ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు అనంతరం రోడ్డు భద్రత పై నియమ నిబంధనలను క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో టి ఆర్ నగర్ ఆటో ప్రెసిడెంట్ సురేష్ శ్రీనివాస్ మల్లేష్ రాము రజాక్ ఇస్మాయిల్ హర్షత్ భాషా భాయ్ అమిద్ మున్నా బబ్లు నరసింహులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం దుప్పట్ల పంపిణీ

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 13:(తెలంగాణ పత్రిక):-




మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత 1033 రోజుల నుంచి జరుగుతున్న ఉచిత అల్పాహార పంపిణీ మరియు ఉచిత దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు న్యాయవాది పాశం రవీందర్ రెడ్డి గైనకాలజీ డాక్టర్ మంజుల తదితరులు. ఈ సందర్భంగా చింత రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు నాయుడు అధ్యక్షతన దాతల సహకారంతో నిర్విరామంగా కొనసాగుతున్న ఉచిత అల్పాహార పంపిణీ నిరుపేదలైన రోగులకు వారికి సహకరిస్తున్న అటెండర్స్‌కు ఎంతో సహకారంగా ఉందని అన్నదానం అన్నింటికంటే మించినదని దుప్పట్ల పంపిణీ ప్రశంసనీయమని కొనియాడారు. మరి కొంతమంది దాతలు లయన్స్ క్లబ్ వారికి సహకరించాలని కోరుతూ తన వంతుగా 10000 రూపాయలు అందజేస్తున్నానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు, ఎండి సలీం, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు మురారి, భాగ్యలక్ష్మి,రాంరెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన కిష్టంపేట సర్పంచ్ అప్పల తిరుమల- శంకరయ్య

**– ఘనంగా వాటర్ ప్లాంట్ ప్రారంభం..**
**– ముఖ్య అతిథిగా హాజరైన ప్రణబ్ బాబు..**
**– మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్ బాబు..**

వీణవంక ప్రతినిధి, జనవరి 13 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండలం కిష్టంపేట గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ నెలలోపే ఎన్నికలు ఇచ్చిన హామీని నెరవేర్చిన పాలకవర్గాన్ని అభినందించి,ఇదే స్పీడ్‌ను రానున్న రోజుల్లో కొనసాగిం చాలని భవిష్యత్ లో గ్రామానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. ఒక కేంద్ర మంత్రి,ఒక ఎంపీ,బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముగ్గురు ఒక్కటైన హుజురాబాద్ స్థానిక పోరులో కాంగ్రెస్ విజయాన్ని ఆపలేకపోయారని అన్నారు.ఇదే ఉత్సాహాన్ని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చూపిస్తామని, జమ్మికుంట హుజురాబాద్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగవేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్తు వినియోగదారుల సౌకర్యార్థం ప్రజాబాట

**– ప్రజాబాటలో విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, ఎస్ ఈ నారాయణ నాయక్**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 13 (తెలంగాణ పత్రిక)



మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు వారంలో మూడు రోజులు మంగళ వారం, గురువారం, శనివారం ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ ఈ నారాయణ నాయక్ అన్నారు. ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిన్న శంకరంపేట మండలంలో విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్‌ను పరిశీలించి అక్కడ ఇబ్బందికరంగా ఉన్న వైర్లను వెంటనే మార్చడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా పిచ్చిమొక్కలను, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, ఎస్ఈ నారాయణ నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగా దారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించడంతో పాటు ఇబ్బందులు తలెత్తకుండా ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యుత్తు వినియోగదారుల సౌకర్యార్థం వారంలో మూడు రోజుల పాటు ప్రతి మంగళవారం, గురువారం, శనివారాల్లో ఆయా ప్రాంతాల్లో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో ఆయా ప్రాంతాల్లో విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్లను ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకోవడం, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద విద్యుత్తు తీగలు, ఫ్యూజ్‌లు, ఎర్తింగ్ వైర్లను సరి చేయడం జరుగుతుందన్నారు. అలాగే తమ శాఖ సిబ్బంది విద్యుత్తు వినియోగ దారులకు ఎలాంటి అవసరమున్నా వెంటనే సరి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఈ రామేశ్వరప్రసాద్, ఏడీఈ మోహన్ బాబు, చిన్నశంకరంపేట ఏఈ లైన్‌మన్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత ప్రమాదాలు నివారించడమే లక్ష్యం

**– పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ...**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 13 ( తెలంగాణ పత్రిక )






రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో అరైవ్.అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి జి .కృష్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి, వారి బాధలను తెలుసు కున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. వాహనాలు నడిపే వారి మద్యం సేవించారాదని అలా చేసిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, వారు కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. అనంతరం గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్, గ్రామాల సర్పంచ్ లు కాల్వల తిరుపతి, రిబ్కా – సంతోష్, వార్డు సభ్యులు , ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యుహాత్మక అడుగులు

**-సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం మంత్రి శ్రీధర్ బాబు**
**-జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ధీమా**

తెలంగాణ పత్రిక టౌన్



సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ యుహాత్మకంగా అడుగులు వేస్తోందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించి సిరిసిల్లలో పార్టీ జెండాను ఎగరవేయడం ఖాయమని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ స్పష్టం చేశారు. పట్టణంలో ప్రతి వార్డు, ప్రతి బూత్ స్థాయిలో బలమైన కార్యాచరణ రూపొందించామని, ప్రజల సమస్యలే అజెండాగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పాలనకు ఈ మున్సిపల్ ఎన్నికలే గట్టి గుణపాఠం అవుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ఇచ్చిన గ్యారంటీలు అమలు చేస్తున్న ఉచిత బస్సు ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంటు రైతులకు రుణమాఫీ లాంటి ఎన్నో. సంక్షేమ పథకాలతో ప్రజల్లో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. ఈ సంక్షేమ ఫలాలు సిరిసిల్ల ప్రజలకు నేరుగా చేరుతున్నాయని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో సిరిసిల్ల పట్టణం అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి ఇంటింటి ప్రచారం చేయాలని, ప్రతి ప్రతి ఒక్క ఓటర్ ని కలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు వివరించాలని సూచించారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని, సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదంతో చరిత్రాత్మక ఫలితం సాధిస్తామని జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..





-పేదలందరికీ సంక్షేమ పథకాలు
-కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం..
-పెద్దపల్లి పట్టణంలో ఘనంగా అభివృద్ధి కార్యక్రమాలు..
-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు .

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 13 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి 10, 11 వార్డుల్లో అర్హులైన 36 మంది కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నూతన నిర్మాణాలకు ముగ్గులు పోసి భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పంపిణి చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు 400 ఎస్ఎఫ్టి కి తగ్గకుండా 600 ఎస్ఎఫ్టి కి పెరగకుండా చూసుకోవాలని సూచించారు. గత పాలకులు పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని ఎన్నికల సమయాల్లో హామీలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయకుండా పబ్బం గడిపారని విమర్శించారు.



కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని పెద్దపల్లి నియోజకవర్గంలో చూసుకున్నట్లయితే అవి నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణం కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, రంగంపల్లి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 13 ( తెలంగాణ పత్రిక )

ఎలిగేడు మండలం శివపల్లి వివిధ గ్రామాలకు సంబంధించిన 21 మంది లబ్ధిదారులకు 22 లక్షల 2 వేల 436 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను స్థానిక పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు తహసీల్దార్, యాకన్నా పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

-రోడ్డు భద్రత వారోత్సవాల్లో శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. జనవరి.13 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో సర్పంచ్ మరియు గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో, చిన్న శంకరం పేట పోలీస్ శాఖ వారి సహకారంతో జాతీయ రహదారి భద్రత మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "అరైవ్--అలైవ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మోటార్ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని, టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,



ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్ట్ ధరించాల్సిందేనని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడవకూడదని స్పష్టంగా తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండని బాలలకు వాహనాలు నడపడానికి ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. ఒకవేళ మైనర్ బాలలకు వాహనాలు ఇస్తే, వాహన యజమానులు మరియు తల్లిదండ్రులకు చట్టపరమైన శిక్షలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎక్కడికైనా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వాహనాలు నడిపి సురక్షితంగా ఇంటికి చేరాలని, మీ కుటుంబ బాధ్యత మీపై ఉందని గుర్తుంచుకోవాలని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగితే కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని, అందుకే రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణించాలి --- గమ్యస్థానానికి చేరండి, ప్రాణాలతో ఉండండి అని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ శ్రీ ఆకుల సంతోష్ నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ, ఎస్ఐ గారు తెలిపిన విషయాలను గ్రామ ప్రజలకు మరొక్కసారి వివరిస్తూ, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని రుద్రారం గ్రామంలో నిర్వహించినందుకు గ్రామ పాలకవర్గం తరఫున పోలీస్ శాఖకు, ముఖ్యంగా స్థానిక ఎస్ఐ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా తొగర్రాయి క్రీస్తు సంఘం చర్చి 30 వ వార్షికోత్సవ వేడుకలు

-క్రీస్తు సంఘం పాస్టర్ ఆనందరావు



కోదాడ : జనవరి 13 (తెలంగాణ పత్రిక)

తొగర్రాయి గ్రామ క్రీస్తు సంఘం చర్చి 30 వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం చర్చి పాస్టర్ మీసాల ఆనందరావు ఆధ్వర్యంలో ఆరాధన కూడికలు ఏర్పాటు చేసి చర్చి సంఘ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకల సంబరాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి నందు బైబిల్ సంబంధించిన అంశాల కూడికల గురించి వివిధ పాఠశాలలో చదువుతున్న చర్చి విద్యార్థులకు పోటీల కార్యక్రమాన్ని నిర్వహించి. అనంతరం పోటీలలో విజేతలుగా అయినటువంటి విద్యార్థులకు వివిధ చర్చిల పాస్టర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘ సభ్యులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

తెలంగాణ పత్రిక, దమ్మపేట(జనవరి 13)

దమ్మపేట మండల కేంద్రంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, స6మాచార, పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, టీపీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి మంగళవారం దమ్మపేట మండల కేంద్ర సుందరీకరణలో భాగంగా మందలపల్లి నుంచి దమ్మపేట వరకు రూ.5 కోట్లకు పైగా నిధులతో నిర్మించిన సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజల ఆర్థిక భారంను తగ్గించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు వంటి మొదలగు పథకాలతో పాటు పట్టణ, గ్రామాల్లో మౌళిక వసతులు పై దృష్టి సారించి అభివృద్ధి చేస్తున్న తమ ప్రభుత్వం పై జరిగిన పంచాయతి ఎన్నికల్లో ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులను, వార్డు సభ్యులను గెలిపించారు అన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఉప సర్పంచ్ లను ఘనంగా అశ్వారావుపేట పట్టణంలో శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో సన్మానించారు. గిరిజన ప్రాంతం ఆదివాసుల ఆరాధ్య దైవాలు సమ్మక్క, సారక్క మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, రావు గంగాధరరావు, సత్యంబాబు, కక్కిరాల రమేష్, పగడాల రాంబాబు, కృష్ణారావు, పర్వతనేని ప్రసాద్, దొడ్డా భాస్కరరావు, చిన్నశెట్టి చిట్టిబాబు, యుగంధర్, గోపి, గట్ల సర్వేశ్వరరావు, చామర్తి గోపిశాస్త్రి, కందుల వెంకటేశ్వరరావు, చక్రాల మల్లేశ్వరరావు, రొయ్యల కుమార్, కొయ్యల ప్రసాద్, దేవయ్య, ధర్మసోతు నరేష్, తాళ్ళ శంకర్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, వనమాల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, దర్మసోతు పద్మ, బద్దె వెంకట లీల, దాసరోజు సరిత తదితరులు పాల్గొన్నారు.

# గోదాదేవి కళ్యాణానికి మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ కు ఆహ్వానం

కామారెడ్డి ,జనవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం నిర్వహించనున్న గోదాదేవి-రంగనాయకుల కళ్యాణోత్సవానికి హాజరుకావాలని కోరుతూ మంగళవారం దోమకొండ మాజీ జడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ కు ఆలయ కమిటీ అధ్యక్షులు పుర్ర బాపురెడ్డి, డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. కళ్యాణోత్సవం, వివిధ కార్యక్రమాలు జరగనున్నాయని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ గోదా రంగనాయక స్వామి కల్యాణం



హుజురాబాద్ జనవరి 13 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం గోదా రంగనాథుల కల్యాణ వేడుకకు వేదికైంది.ధనుర్మాస ముగింపు వేళ ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. అత్యంత భక్తిశ్రద్ధల మధ్య, వేద మంత్రోచ్చారణల సాక్షిగా జరిగిన ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తుల పాలిట కల్పవల్లి, గోదా దేవి.. సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడి స్వరూపమైన రంగనాయక స్వామిని పరిణయమాడిన అద్భుత ఘట్టం భక్తులను పరవశింపజేసింది. భోగి పండుగను పురస్కరించుకుని, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, తిరుప్పావై పారాయణం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. మంగళ వాయిద్యాల హోరు, భక్తుల గోవింద నామస్మరణ మధ్య జీలకర్ర బెల్లం, మాంగల్య



ధారణ ఘట్టాలు అత్యంత వైభవంగా జరిగాయి.లోక కల్యాణం కోసం, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ కల్యాణం జరిపించినట్లు పూజారులు తెలిపారు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఆలయ చైర్మన్ ఇంగిలి రామారావు, ఆలయ ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. చివరగా భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# కామారెడ్డిలో సిసి రోడ్ల ప్రారంభించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి , జనవరి 13 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని 20,21,22,23 వార్డ్ బొంబాయి కాలనీ, రాజీవ్ కాలనీ లో నూతనంగా సీసీ రోడ్లను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, సత్యం, యూనుస్, ప్రసాద్, వార్డ్ ప్రజలు, మహిళలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల వెంకటేష్ పుట్టిన రోజు సందర్భంగా ముగ్గుల పోటీలు

**-విజేతలకు బహుమతులు అందజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) జనవరి 13



కడ్తల్ మండలం చరికొండ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్,చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మ దినం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి మూడు వేలు, పట్టు చీరరెండవ బహుమతి రెండు వేలు, పట్టు చీరమూడవ బహుమతి 1,000 రూపాయలు, పట్టు చీర మిగితా ఆడపడుచులకు 5 చీరలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలికోట నరసింహ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లాలికోట జంగయ్య గౌడ్ మరియు సిద్ధమోని నరేష్ గౌడ్ గ్రామ సీనియర్ నాయకులు సాపా నరేష్, సాబేర్, మేడ నర్సింహ,సంగెం శ్రీను, బాదం మహావీర, కాసాని దశరథం, సాప వెంకటయ్య, జంగయ్య,దర్గయ్య, మహేందర్ మరియు సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెల్దండలో క్రికెట్ పోటీలు ప్రారంభం

**-క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**



తెలంగాణ పత్రిక,కల్వకుర్తి ప్రతినిధి ( జనవరి 13)

వెల్దండ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న వి పి ఎల్ సీజన్- 1 క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తూ శారీరక దృఢత్వాన్ని అందిస్తాయి అని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆర్య వైశ్య సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిల సంజీవ కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను,వార్డు సభ్యులు గుద్దటి కిష్టల్,మారేపల్లి శ్రీను,ముదికొండ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల పుల్లయ్య , ఎండీ రషీద్ , కృష్ణ ముదిరాజ్, క్యాసరపు వెంకటయ్య బయ్య మల్లయ్య,రేవల్లి రాజు క్రీడాకారులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు

**-విద్యుత్ ఓల్టేజ్ సమస్యకు పరిష్కారం**



తెలంగాణ పత్రిక ప్రతినిది (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ ఓల్టేజి సమస్య కలదు. లో ఓల్టేజి సమస్య తో గ్రామంలో ప్రజలు వారి నివాసంలో లో ఓల్టేజ్ తో కరెంట్ సరిపడ లేక ఇబ్బంది పడ్డారు. గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల రాములు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో గ్రామంలో గతంలో ఉన్న 15 కె వి ట్రాన్స్ఫార్మర్స్ స్థానంలో నూతనంగా 25 కె వి ట్రాన్స్ఫార్మర్స్ ను బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్, ఉపసర్పంచ్ ఎముక రవి, గ్రామ కార్యదర్శి తిరుపతి గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేందర్, తాడేం మౌనిక మల్లయ్య, డొక్కు చెన్నమ్మ జంగయ్య, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాయకులు మొక్తాల బాల్ జంగయ్య, వీరెడ్డి రాకేశ్ రెడ్డి, దార పాండు, కుమ్మరి శ్రీరాములు, గుమ్మకొండ జంగయ్య,పిప్పల్ల రామస్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన తాసిల్దార్ విటల్

తెలంగాణ దినపత్రిక :జనవరి.13బోధన్ మండలం:



బోధన్ మండల తాసిల్దార్ విటల్ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలందరికీ,అధికారులకు ,అనాధికారులకు, విద్యార్థి విద్యార్థినీలకు, ప్రజా సంఘ నాయకులకు, భోగి, సంక్రాంతి కనుమ శ్రీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పట్టణ గ్రామ ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరినారు గ్రామాల్లో రైతులకు సంక్రాంతి పండుగ, పంటల పండుగ, ఇది రైతులకు లభించిన పంటకు కృతజ్ఞత చెప్పే గొప్ప పండుగ నీ తెలిపారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ మోహన్ నాయక్

**- అభినందించిన తండావాసులు**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 13 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండల పరిధిలోని కామారం తండా గ్రామ పంచాయతీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి పై నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలన్న తండావాసుల విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించిన సర్పంచ్ మోహన్ నాయక్ సంబంధిత త్రాగు నీటి విభాగం మిషన్ భగీరథ ఏఈ స్వప్న గారి పర్యవేక్షణలో తమ పంచాయతీ పాలకవర్గ సభ్యుల తో కలిసి మంగళవారం నాడు సమస్య పరిష్కారం కోసం అవసరమైన మేజర్ మరమతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు ఈ సందర్భంగా తండావాసులు సర్పంచ్ మోహన్ నాయక్ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత ఉపసర్పంచ్ విజయ తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరితగతిన నిర్మించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 జనవరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం రామాయంపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించనున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ గ్రేటర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులను ప్రపంచ స్థాయిలో పోటీలో ముందు వరుసలో ఉంచేందుకు ఇంటిగ్రేటెడ్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన



పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ, పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. అధికారులు



ఎప్పటికప్పుడు ఈ నిర్మాణాలపై సమీక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ అధికారులు ఉన్నారు.

# ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్ గుప్త

కామారెడ్డి ,జనవరి 13, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఐవిఎఫ్ నిరంతరం పాటుపడుతుందని వైశ్యుల కోసమే కాకుండా,సమాజ హితం కోసం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎర్రం చంద్రశేఖర్,దొంతి సుధాకర్,కస్వ వెంకటేష్ లను కామారెడ్డి జిల్లా ఐ.వి.ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చిలువేరి



మారుతికి అవకాశం కల్పించడం జరిగిందని తెలియజేశారు,అధిక సంఖ్యలో సంఖ్యలో ఆర్యవైశ్యులు ఐవిఎఫ్ లో బాధ్యతలు చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. కామారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా బుక్క రజని, చిలువేరి శ్రీదేవి,గజవాడ అన్నపూర్ణ,యువజన విభాగం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ఎర్రం ఈశ్వర్,కౌడ ప్రవీణ్,దొంతి నిఖిల్,జిల్లా ఆధ్యాత్మిక కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారులుగా ఎల్లంకి సుదర్శన్ ఎర్రం విజయ్ కుమార్ పదిర కాశీనాథం,ఉపాధ్యక్షులు,సంయుక్త కార్యదర్శి, యువజన విభాగం మహిళా విభాగం కమిటీలు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, కోశాధికారి కొడిపాక నారాయణ, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కట్ట రవికుమార్,ప్రధాన కార్యదర్శి రొంపల్లి సంతోష్,కోశాధికారి నరేష్, మహిళా విభాగం నాయకురాలు ఉప్పల స్వప్న,చందా భాగ్యలక్ష్మి, లంకెలపల్లి మంజుల,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత సంక్రాంతి ముగ్గుల సంబరాలు

కామారెడ్డి ,జనవరి 13, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 పురస్కరించుకుని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము ప్రాంగణంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఇట్టి టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 కార్యక్రమంలో భాగంగా మహిళా ఉద్యోగులు వేసిన ముగ్గులకు గాను మొదటి బహుమతి శాంభవి, శాంతి విద్యా శాఖ వారికి, ద్వితీయ బహుమతినీ రోజా రాణి రవళి రెవెన్యూ శాఖ అదేవిధంగా గౌతమి అరుణ మత్స్యశాఖ వారు గెలుచుకోవడం జరిగినది. అదేవిధంగా తృతీయ బహుమతిని ప్రియాంక పద్మ ఆడిట్, చీఫ్ ప్లానింగ్ శాఖ పొందడం జరిగింది. టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగుల ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి అందజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకమని అదేవిధంగా మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో ముందు ఉండి జిల్లా కార్యాలయాల్లో వారి పనులను సంతృప్తికరంగా నిర్వహించుకుని జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కోరడం జరిగినదిఅదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు



అభినందించి జిల్లా ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించడం ఒక మంచి సాంప్రదాయమని ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి ఉద్యోగులకు అదేవిధంగా జిల్లా ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి కార్యదర్శి ముల్క నాగరాజు కోశాధికారి ఎం దేవరాజు ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి ఎంసీ పోచయ్య , ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్ కల్చరల్ సెక్రటరీ రాజ్ కుమార్ ఈసీ నెంబర్లు సాయినాథ్, లక్ష్మణ్ మరియు దత్తాద్రి అర్బన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, సృజన్ జిల్లా క్లాస్ ఫోర్ సంగం కార్యదర్శి మక్బూల్ మరియు వారి కార్యవర్గ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ కు 10000 అందజేసిన ఎన్నారై బాలరాజ్ గౌడ్

కామారెడ్డి, జనవరి 13, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమవారంపేట గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని నిర్వహిస్తున్నటువంటి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణ ఖర్చులకోసం సోమార్పేట గ్రామ ఎన్ఆర్ఐ అల్టిష గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ దుబాయ్ ఇంచార్జ్ బాలరాజు గౌడ్ 10 వేల



రూపాయలు టోర్నమెంట్ నిర్వహణకు అందజేశారు. ఈ డబ్బులను కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల్ అధ్యక్షులు మాలోత్ నౌసిలాల్ నాయక్ చేతుల మీదగా అందజేశారు. ఆర్థిక సాయం చేసిన బాలరాజు గౌడ్ కు నౌసిలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు బిఆర్ ఎస్ లో చేరిక

కామారెడ్డి , జనవరి 13, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేవైఎం నాయకులు బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్ పార్టీ లో మంగళవారం చేరారు. బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ ఆధ్వర్యంలో గంప గోవర్ధన్ చేతుల మీదుగా బొంబాయి సాయి ప్రమోద్ రెడ్డి మిత్ర బృందానికి బిఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా మించిన గంప గోవర్ధన్. ఈ సందర్భంగా కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అధికారంలో



ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ మోసాన్ని చూసి బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందినటువంటి యువకులు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్, బిఆర్ఎస్ అని అన్నారు. రాబోవు రోజుల్లో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువకులందరినీ సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గడికింది చంద్రకాంత్, కోశాధికారి సాయి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాజీథ్, యూత్ నాయకులు బాబా గౌడ్, సమీర్ సాయి, బషీర్, అమాన్ తో పాటు 20 మంది బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# పేదల ఆశలతో ఆటలాడొద్దు -- బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ

సదాశివపేట జనవరి 13( తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలోని సిద్ధాపూర్ హౌసింగ్ బోర్డులో నిరుపేదలకు ఇస్తున్న ప్లాటు స్థలాల విషయంలో బిఆర్ఎస్ నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, అధికారంలో పది సంవత్సరాలు ఉండి ఏం అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్సిపల్ సత్యనారాయణ సవాల్ విసిరారు. 2013 సంవత్సరంలో జగ్గారెడ్డి హయంలో ఇచ్చిన ప్లాట్లకు పొజిషన్ చూపించలేకపోయిన బిఆర్ఎస్ నాయకులు,తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధిలో



పట్టణం కుంటపడిపోయిందని ఎద్దేవా చేశారు. అన్ని పార్టీలు తిరిగి అందరి దగ్గర చీ కొట్టించుకున్న శివరాజ్ పాటిల్ ,జగ్గారెడ్డి గురించి మాట్లాడడం సిగ్గుచేటని, పెద్ద నాయకులు తెలుసు అంటూ వారి పేరుతో వ్యాపారం చేసే శివరాజ్ పాటిల్ జగ్గారెడ్డిని విమర్శించే స్థాయి కాదని అన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందించే విషయంలో అసత్య ప్రచారాలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి పేదలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే రాదంతం చేయడం మానుకొని మాతోపాటు కలిసి రండి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ లో కూడా నిరుపేదలకు కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారి, బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చారని ఆరోపించారు. పార్టీలో మీరు అవలంబిస్తున్న విధానాలు వల్లే మేము పార్టీ నుండి బయటకు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్ గౌడ్, పిల్లోడి విశ్వనాథం, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, గుండు రవి, రాయపాడు రమేష్, వాజిద్,నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శరత్ చంద్ర, రాములు గౌడ్, కొత్తగొల్ల శేఖర్,షెఙ్జీ,సాబేర్, లడ్డూ,లతీఫ్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

-మంత్రి పదవి పై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు

-మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిం

చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 13

చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా లో ఇద్దరు మంత్రులు ఉన్నా అభివృద్ధి మాత్రం కనిపించడం లేదన్నారు. తెలంగాణ ఇంజనీర్లు తయారు చేసిన డీపీఆర్ ఆమోదిస్తే తెలంగాణలోని మునుగోడు ప్రాంతంలోని శివన్నగూడెం, కిష్టరాంపల్లి ప్రాజెక్టు, నక్కలగండి కి నీళ్లు రావడంతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం అయ్యేదన్నారు. కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం సమగ్ర విషయాలతో సుప్రీంకోర్టుకు వెళ్లఅబశ్రీశ్రీకుండా అవగాహన లోపంతో తప్పుడు సమాచారం ఇస్తే సుప్రీంకోర్టు తిరస్కరించిందన్నారు. తెలంగాణలో నీటి సమస్య తీరాలంటే రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావాల్సిన అవశ్యకత ఉందఅబశ్రీశ్రీని.. అది కెసిఆర్ తోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పునరాలోచిస్తున్నారని అందుకే మొన్నటి సర్పంచ్



ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కటారన్నారు. నేడు ప్రభుత్వ సలహాదారులుగా చంద్రబాబు మనుషులు ఉన్నారని దీంతో రాష్ట్రంలో నేడు జలదోపిడి జరుగుతుందన్నారు. ఇక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సాగునీటి పై రోడ్లపై ఎలాంటి అవగాహన లేదన్నారు. ఆయనకు మంత్రి పదవీ పై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదన్నారు. మంత్రి పదవి వచ్చేది తెలువదు. కానీ నిత్యం మంత్రి పదవి స్మరణతో నియోజకవర్గం ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారన్నారు.”చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలతోపాటు చండూరు రెవిన్యూ డివిజన్ గా తానే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతాన్ని అనేక విధాలుగా నేను అభివృద్ధి చేస్తే.. ఆయన చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు . రాజగోపాల్ రెడ్డి పద్నాలుగు సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా ఉండి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికి కూడా అభివృద్ధి పనిచేయలేదని అన్నారు. చేసిన పనులకు బిల్లులు ఇచ్చే దిక్కులేదు కానీ రానున్న రెండు సంవత్సరాలలో అభివృద్ధి చేస్తాను అనడం సిగ్గుచేటు అన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి వనులను ప్రజలకు వివరిస్తూ రానున్న మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సమయత్తం కావాలని సూచించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ , మున్సిపల్ మాజీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న , మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు,ఎత్తపు మధుసూదన్ రావు,అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్ ,చండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు,టి ఆర్ఎస్ మండల నాయకులు రావిరాల నగేష్,ఈరిగి రామన్న, జగదీష్ పాల్గొన్నారు.

# పెబ్బేరు పట్టణంలో ప్రజల గోస ‘బీజేపీ భరోసా’

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 13:

పెబ్బేరు పట్టణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ చేపట్టిన ‘బీజేపీ భరోసా’ కార్యక్రమం మొదటి విడత మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగిసింది. గత నెల 28వ తేదీ నుంచి జనవరి 13వ తేదీ వరకు పెబ్బేరు పట్టణ కేంద్రంలోని 12 వార్డుల్లో బీజేపీ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, పెబ్బేరు పట్టణంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు పరస్పరం విమర్శలు చేసుకుంటూ, అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఒకరిపై ఒకరు నిందలు మోపుకోవడానికే పరిమితమయ్యారని ఆరోపించారు. పట్టణ అభివృద్ధి పక్కన పెట్టి రాజకీయ దూషణలకే ప్రాధాన్యం ఇస్తూ ప్రజలను అయోమయంలోకి నెట్టుతున్నారని విమర్శించారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి లభించిన స్పందన తమకు ఆశ్చర్యాన్ని కలిగించిందని బీజేపీ నేతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నట్లుగా సన్నబియ్యం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోందన్న ప్రచారం అవాస్తవమని, కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతోనే పేద ప్రజలకు సన్నబియ్యం అందుతోందని ప్రజలకు ఇప్పటికే స్పష్టత వచ్చిందన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు, పథకాల గురించి ప్రజలే వివరించి చెప్పడం గమనార్హమని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మొదటి, రెండో వార్డుల ప్రచారంలో



స్థానిక ఎమ్మెల్యే బీజేపీని “అక్షింతల పార్టీ”గా వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందన్న భయంతోనే తమపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఎవరి నిధులు ఎవరు పంపిస్తున్నారన్న విషయం స్పష్టంగా తెలుసునని, పేదలకు చెందాల్సిన సన్నబియ్యం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతోనే అందుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కూడా బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. “బోడ ఎక్కినాక ఓడ మల్లయ్య, బోడ దిగినాక బోడి మల్లయ్య” అన్న సామెతకు కాంగ్రెస్ పాలన నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. వృద్ధులకు రూ.2,000 పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని చెప్పి మోసం చేశారని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి అమలు చేయలేదని ఆరోపించారు. అలాగే రైతులకు రూ.15,000 రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి, రూ.12,000 కూడా పూర్తిగా ఇవ్వని పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని బీజేపీ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## సంగారెడ్డి 17 నుంచి సంసద్ ఖేల్ మహోత్సవ పోటీలు

సంగారెడ్డి జనవరి 13 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి...



సంగారెడ్డి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ మైదానంలో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు సంసద్ ఖేల్ మహోత్సవ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, కోకో, సెటిల్ బ్యాట్మెంటన్, క్రికెట్ వంటి క్రీడలు జరుగుతాయి. 15 నుంచి 21 సంవత్సరాల లోపు క్రీడాకారులు మాత్రమే పాల్గొనడానికి అర్హులు. మరిన్ని వివరాల కోసం 99 853 511 11 నెంబర్ను సంప్రదించగలరని కోరుచున్నాము.

## వాలీబాల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిగా కోటగిరి టీమ్.




కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 13.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్ ను మూడు రోజులపాటు నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో బాన్సువాడ బోధన్ నియోజకవర్గ జట్లు పాల్గొన్నారు.వాలీబాల్ క్రీడలు మూడు రోజులు రసవత్తంగా కొనసాగాయి.ఈ పోటీల్లో 25 జట్లు పోటీ పడగా వారిలో మొదటి బహుమతి విన్నర్ గా కోటగిరి టీమ్ గెలుచుకోవడం జరిగింది. రెండవ బహుమతి రన్నర్ గా బాన్సువాడ టీం గెలుపొంది 4444/- రూపాయల నగదును గెలుచుకున్నారు. ఈ రెండు టీములకు ఎస్ఐ సునీల్ స్థానిక సర్పంచ్ ఉప్పల గంగారం చేతులమీదుగా మెమొంటోలను నగదును అందజేశారు. ఈ సందర్భంగా కోటగిరి ఎస్సై సునీల్ మాట్లాడుతూ..... క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలని వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు సూచించారు. ఆట ఆడే సమయంలో ఒకరినొకరు సమన్వయం చేసుకుంటూ క్రీడల్లో నైపుణ్యతను చాటే విధంగా టీం సభ్యులకు ఉత్సాహాన్ని కలిగే విధంగా ప్రోత్సహించాలన్నారు. క్రీడలు ఆడే సమయంలో నిరుత్సవ పడకుండా గెలుపే లక్ష్యంగా క్రీడను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుప్పల గంగారం ఉపసర్పంచ్ కమలాబాయి వార్డు మెంబర్ కోటగిరి సతీష్ చంద్రకళ లక్ష్మి నాగరాజు గ్రామ పెద్దలు యువకులు వివిధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాలీబాల్ నిర్వాహకులు సతీష్ కుమార్ చిరంజీవి మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలి....

-మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్



హుజురాబాద్ జనవరి 13 (తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల సంఘం అథరిటీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ ను జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జి చేసుకోవాలని అయన తెలిపారు. నేటి నుండి ఈ నెల 16వ తేదీ వరకు పోలింగ్ స్టేషన్ లు ఫైనల్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ డ్రాఫ్ట్ ఆర్డీవో కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో ప్రచురించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్టేంట్లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఇస్రోజివాడి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి , జనవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఇస్రోజివాడి గ్రామంలో మంగళవారంనిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో టీపీసీసీ కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చంద్రశేఖర్ రెడ్డిచేతుల మీదుగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అప్పుడే మానసిక, శరీరకంగా ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. యువతతో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ఇలాంటి టోర్నమెంట్లు మరిన్ని ఏర్పాటు చేయాలని ఎల్లవేళలా మీకు నా సహా సాగరాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, గడ్డమీది మహేష్,గౌరు నవీన్ కుమార్ కామారెడ్డి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, బండారి శ్రీకాంత్, ప్రణీత్, అజీజ్, నవీన్ ఉన్నారు,

## హుజూరాబాద్ సమ్మక్క సారలక్క జాతరకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

హుజురాబాద్ జనవరి 13 (తెలంగాణ పత్రిక)



హుజురాబాద్ నియోజకవర్గంలో నిర్వహించనున్న సమ్మక్క--సారలక్క జాతరకు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆమెను కలిసిన ప్రణవ్, హుజూరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన సమ్మక్క--సారలక్క జాతరల కమిటీల వివరాలను మంత్రికి వివరించారు. అలాగే హుజూరాబాద్‌లో జరిగే సమ్మక్క--సారలక్క జాతరకు తప్పక హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్పందించి, జాతరను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ, హుజూరాబాద్ సమ్మక్క-సారలక్క జాతరను రాష్ట్ర స్థాయిలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు అర్హులైన అభ్యర్థులు/సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానం

సూర్యాపేట జిల్లా జనవరి 13 (తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లాలోని ( 5) మున్సిపాలిటీలలో నిర్వహించనున్న 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అవసరమైన ఎన్నికల సామాగ్రిని సరఫరా చేసేందుకు అర్హులైన అభ్యర్థులు/సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు,సంస్థలు ఈ నెల 17 న ఉదయం 11 గంటలకు, సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం లోని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హాజరుకావాలని ఆయన కోరారు.వివరాలకు 9885627131 ఫోన్ నంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## బిచ్కుందలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

జుక్కల్ నియోజకవర్గం/తెలంగాణ పత్రిక జనవరి 13



బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. పలు కాలనీల్లో కల్వర్టుల నిర్మాణం, వరద నీటి నివారణ, మురుగు నీటి కాలువలు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులకు శంకుస్థాపనలు చేశారు. సుమారు రూ.15 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు వేగవంతమైన పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి యూనిఫార్మ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రచారం

తెలంగాణపత్రిక వనపర్తి జిల్లా జనవరి 13:



పెబ్బేరు పట్టణ కేంద్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి. దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, అలాగే పెబ్బేరు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ నియోజకవర్గ మున్సిపాలిటీలకు 45 కోట్ల బడ్జెట్ను తీసుకొచ్చిన డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)13/01/26



ఐజ మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపు – అదనంగా మరో 5 కోట్లు మీడియా సమావేశంలో వెల్లడించిన మాస్టర్ షేక్షావలి ఆచారి ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ నాగా సంపత్ కుమార్ గారి ఆదేశానుసారం రాబోవు మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తల చేత సన్నాహక సమావేశాన్ని ఐజ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో సమావేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాస్టర్ షేక్షావలి ఆచారి మాట్లాడుతూ.. గడచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కాళ్లరాచి స్వంత లాభాలకి పట్టం కట్టారని విమర్శించారు. ఐజ మున్సిపాలిటీలో గత పదేళ్లుగా జరగని అభివృద్ధిని ఎండగడుతూ నేడు సంపత్ కుమార్ గారు అలంపూర్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలకు 45 కోట్లను తీసుకురావడమే కాకుండా ఐజకు అదనంగా మరో 5 కోట్లను కేటాయిస్తూ మొత్తం 20 కోట్ల రూపాయల బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే గడిచిన 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో ఐజ మున్సిపాలిటీ ఎంతో నష్టపోయింది . ఈ నష్టాన్ని సరిదిద్దుకోవాలంటే రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐజ మునిసిపాలిటిపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ఈ సమావేశంలో సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బి.దొడ్డప్ప, ఆర్ శ్రీధర్ ,ప్రకాష్ గౌడ్ ,జనార్దన్ రెడ్డి ,రాముడు,మద్దిలేటి మధు కుమార్ మాట్లాడుతూ ఇంతవరకే అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను గెలిపించి నష్టపోయామని మన ఐజ పట్టణం అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికల్లో ఐజ మునిసిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచార్ల కుమార్, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాణమ్మ , రాజు నారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ,అధికార ప్రతినిధి మైనర్ బాబు ,బసవరాజు, దేవేంద్ర, పాండురంగ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారులు అత్యుత్తమ సేవలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 జనవరి





మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారిచే టేబుల్ క్యాలెండర్ మరియు వాల్ క్యాలెండర్ , ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారితో ఆవిష్కరించడం జరిగినది .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధికారులకు వారి కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో అధికారుల భాగస్వామ్యం చాలా అవసరమని ఉత్తమ సేవలతో మెదక్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విట్టల్ ప్రెసిడెంట్ నాగభూషణం సెక్రటరీ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ ఎల్లయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ వేణు వైస్ ప్రెసిడెంట్ మహేష్ సౌజన్య మధులత గంగాధర్ యాదగిరి నాగరాజు జెంట్ సెక్రెటరీ బాల నరసయ్య శిరీష స్వరూ రాథోడ్ సాయిలు సుదర్శన్ ఆర్గనైజర్ సెక్రెటరీ యాదగిరి రాజశేఖర్ రామచంద్ర రాజు బాల రెడ్డి సుధాకర్ నరేందర్ మహేష్ మహేష్ కిష్టయ్య లింగేశ్వర్ హరి ప్రసాద్ వారితోపాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్ శ్రీనివాసరావు జగదీశ్వర్ అనిల్ కుమార్ మరియు వివిధ శాఖలకు చెందిన హెచ్ డి అందరూ పాల్గొని ఈ క్యాలెండర్ ఆవిష్కరణ విజయవంత చేయడం జరిగినది.

## ప్రజా భవన్ లో పచ్చి అబద్ధాలు మాట్లాడిన రేవంత్ రెడ్డి

-తన అబద్ధపు మాటలు మానుకొని వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.

-వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్

మునగాల : జనవరి 13 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలసమయంలో వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండా తమ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందంటూ నిన్న ప్రజా భవన్ లో పచ్చి అబద్దాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అబద్ధపు మాటలు అసత్య ప్రచారాలు మానుకొని ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు కృషి చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు మంగళవారం మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమాజంపై వివక్ష ప్రదర్శిస్తున్న తీరు బాధాకరమని ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుని హోదాలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పింఛన్లను అదే నెలలో 6000/- పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తిస్తామని ముఖ్యంగా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండేళ్ల పరిపాలనలో నేటి వరకు వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా నిన్న ప్రజాభవన్ లో తమ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి పాటుపడుతుందంటూ అబద్ధపు మాటలు చెప్పిన తీరు దురదృష్టకరమని నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వికలాంగుల సమాజంపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను వెంటనే వాయిదా వేసి వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీలోనూ వికలాంగులను కోఆప్షన్ సభ్యులుగా నియమించాలని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ హామీ బ్యాక్లాగ్ ఉద్యోగాల హామీలను నెరవేర్చడంతో పాటు 2024 డీఎస్సీలో మెరిట్ స్కోర్ సాధించిన వికలాంగుల పిల్లలకు బోధించే స్పెషల్ బిఎడ్ అభ్యర్థులకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు స్పెషల్ బిఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్ బట్టు రాజు విద్యార్థి సంఘం నాయకులు బండి శ్రీనివాస్ మైసగళ్ళ జగన్ పులి నాగభూషణం కేశవ్ కొర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

– సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

హుజురాబాద్ జనవరి 13 (తెలంగాణ పత్రిక)



మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని, ఆదరించి, ఆశీర్వదించి గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు.జమ్మికుంట పట్టణ కమిటీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మూడు మున్సిపాలిటీలో, ఒక కార్పొరేషన్ లో ఎన్నికలు రాబోతున్నాయనీ బలమున్నచోట సిపిఎం అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 5వార్డుల్లో సిపిఎం కౌన్సిలర్లుగా పోటీ చేయాలని పట్టణ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే నీతిగా నిజాయితీగా పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారన్నారు. నేడు రాజకీయాలు వ్యాపారంగా మారాయని, లక్షలు ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలిచి అదనంగా సంపాదించుకునేందుకు లాభాల కోసం రాజకీయాల అన్నట్లుగా నేడు రాజకీయాలు మారాయని, డబ్బు పంపిణీ,మద్యం పంపిణీ చేసి ఓట్లు దండుకొని గెలిచాక వార్డుల అభివృద్ధి పట్టణ అభివృద్ధి పట్టడం లేదని అదే సిపిఎం అభ్యర్థులు గెలిస్తే నిత్యం ప్రజా సమస్యల కోసం పనిచేసే కార్యకర్తలు వార్డు సమస్యల పరిష్కారం కోసం పనిచేసేందుకు వార్డు ఓటర్లు అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ వార్డు అభివృద్ధికి నిధులు సాధించేందుకు ఉద్యమిస్తామని పోరాడి వార్డును అభివృద్ధి చేస్తామని కాబట్టి వార్డుల అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, నాయకులు జక్కుల రమేష్, వడ్లూరి కిషోర్, దండిగారి సతీష్, కన్నం సదానందం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
బుధవారం,
జనవరి 14 2025
కరీంనగర్


# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి

**-సంక్రాంతి సందర్భంగా వికలాంగుల జాతీయ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి కదారి నర్సమ్మ**

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 13 జనవరి

సంక్రాంతి సందర్భంగా వికలాంగుల జాతీయ హక్కుల వేదిక ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల కిషన్ భవన మరియు ఒకటో వార్డు ఔరంగాబాద్ లో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కదారి నర్సమ్మ మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు దేశంలో మహిళలను లింగ వివక్షతతో మహిళ లను అంగడిలో సరుకుల చూస్తున్నారని అన్నారు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మహిళల పట్ల రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు మహిళలను కించపరుస్తూ అవమానపరుస్తూ హత్యలు చేస్తున్న ప్రేక్షక పాత్ర పోషిస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు





అమలు చేస్తున్నామంటూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు కోటీశ్వరులు చేస్తామంటూ భ్రమలు చెప్పి మహిళల పట్ల విలువలను భంగాపరుస్తున్నారని అన్నారు మహిళలను రాష్ట్రంలో కోటీశ్వరులను చేస్తామంటూ మహిళలను మోసపూరిత మాటలతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు ఇవ్వకుండా మహిళలను మోసం చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా మహిళలు పాలకులను నమ్మద్దని అన్నారు అందుకే రాష్ట్రంలో గాని జిల్లాలో గాని గ్రామాల్లో గాని మహిళలు ధైర్యంతో దాడులను ఎదుర్కోవాలని ఈ చైతన్యాన్ని ఎన్ పి ఆర్ డి తెలంగాణ వికలాంగుల జాతీయ హక్కుల వేదిక ఆధ్వర్యంలో చైతన్య పరుస్తున్నందుకు నేను గర్వపడుతున్నాను కావున ఇట్లాంటి కార్యక్రమంలో మహిళలందరూ భాగస్వాములై చైతన్యం పొందాలని తెలంగాణ రాష్ట్రం మహిళలకు పెద్దపీట వేస్తున్నానని చెబుతున్న రాష్ట్రంగా ఉంది కానీ మహిళలను మోసపూరితమ్ మాటలతో మోసానికి గురి చేస్తుందని అన్నారు అందుకే అందుకే ఇట్లాంటి ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొని అందరూ ఉత్సవం కావాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి వికలాంగుల కుల జాతీయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి యాదగిరి జిల్లా నాయకురాలు కే కవిత వైదుర్గ టౌన్ కమిటీ కార్యదర్శి శ్రీదేవి నరేష్ స్వరూప నరేష్ మంగ్లీ జయ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ నేతల విస్తృత సమావేశం

**-మున్సిపల్ ఎన్నికల గెలుపే లక్ష్యంగా నేతలకు దిశానిర్దేశం**

కుత్బుల్లాపూర్, జనవరి 13 (తెలంగాణ పత్రిక):

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం శంభీపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గడ్డపోతారం మున్సిపల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పటాన్ చెరువు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పూర్తిగా సర్వే ఆధారంగా, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే కేటాయిస్తామని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు, క్రమశిక్షణ పాటిస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి భారీ మద్దతు ఇచ్చారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఘనమైన విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి అధిక సంఖ్యలో సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని ఘన విజయ దిశగా నడిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-పేదలకు విద్య వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత**

**-రైతు సంక్షేమ పథకాలను రైతులు వినియోగించుకోవాలి**

**-సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గణపురం గ్రామంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన**

**-ఆత్మహత్య చేసుకున్న రైతుతో పాటు,గుండె పోటుతో మరణించిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి**

**-రూ.మూడు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత**

నంగునూరు, జనవరి 13( తెలంగాణ పత్రిక):

పేదలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపురం గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఎల్ల రాజిరెడ్డి (50), గణపురం రాములు(45) కుటుంబాలను సోమవారం రాత్రి పరామర్శించారు. రెండు కుటుంబాలకు రూ.మూడు లక్షల చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పుల బాధ భరించలేక ఘనపురం గ్రామంలో ఎల్ల రాజిరెడ్డి మృతి చెందిన విషయం పత్రికల్లో చదివి బాధ పడినట్లు తెలిపారు. బాధ్యత గల మంత్రిగా రాజిరెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చేందుకు వచ్చినట్లు



తెలిపారురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసని, ఇలాంటి ఘటనలు చాలా బాధాకరమని అన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక, వ్యవసాయంతో పాటు తనకు వీలయ్యే వ్యాపారం ప్రారంభించి రాజిరెడ్డి అప్పుల పాలయ్యారని తెలిసి హృదయం కలిచి వేసిందని చెప్పారు. రాజిరెడ్డి భార్య వేదన తీర్చలేనిదన్నారు. రాజిరెడ్డి కుమారుని అర్హతలు తగినవిధంగా ఏదైనా కంపెనీలో ఉద్యోగం కల్పిస్తామని చెప్పారు. తాను వ్యక్తిగతంగా సాయం చేయడమే కాక రైతు బీమా కింద కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని మంత్రి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నదని, రైతులకు అవసరమైన రుణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతుల కష్టసుఖాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో తాను వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు తోడుగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఇదే గ్రామంలో చిన్న వయసులోనే ఘనపురం రాములు గుండె పోటుతో మరణించడం బాధాకరమన్నారు. వీరి కుటుంబానికి వ్యక్తిగతంగా సాయం అందించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంతో పాటు, పేదలకు విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రైతులు ధైర్యంగా ఉండాలని కోరారు. పేదలకు ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.అయిదు లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కోసం కింద వైద్యం కోసం మంత్రి సహాయ నిధి నుంచి రూ.600 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వైద్యం చేయించుకునే స్థోమత లేని పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే 24 గంటల్లోగా రూ.మూడు లక్షల వరకు ఎన్వోసీ జారీ చేస్తున్నట్లు తెలిపారు. పేదలు దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ సీ సీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెలికాని యాదగిరి, కరెడ్ల వెంకట్ రెడ్డి, పంగ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యం కుటుంబాన్ని శోకసముద్రంలో ముంచుతుంది

**-»»Arrive Alive` అనే నినాదం ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలి.**

**-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 జనవరి

దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ గారి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా "ాాతీతీఅజవ ాాశ్రీఅజవ" (అరైవ్ అలైవ్) అనే వినూతన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం జిల్లావ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఘనంగా ప్రారంభమైంది.జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, తొలి రోజు కూల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతనశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పాల్గొని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, అందువల్ల ప్రతి ద్విచక్ర



వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్టు వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. "ాాతీతీఅజవ ాాశ్రీఅజవ" కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో బాధ్యతాయుతమైన వాహన వినియోగంపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నినాదంగా మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, అదే గ్రామానికి చెందిన 25 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనను ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో వివరిస్తూ, ఆ విషాదాన్ని కళ్లకు కట్టినట్లుగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సంఘటన అక్కడి వారందరినీ చలింపజేసి, రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేసింది.చివరగా గ్రామస్థులతో రోడ్డు భద్రత పై ప్రతీజ్ఞ చేయించారు.అనంతరం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఏఎంవీఐ శ్రీనివాస రావు, కూల్చారం ఎస్సై అహమ్మద్ మోహినొద్దీన్, గ్రామ సర్పంచ్ దయాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సాయినాథ్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు...

హుజురాబాద్ జనవరి 13 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో సాయినాథ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ మరియు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ కొత్తపల్లి ఏరియాలో 25 సంవత్సరాల నుండి సాయినాథ్ యూత్ అసోసియేషన్ వారు అనేకమైన స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటున్నారు ఈ ప్రాంత ప్రజలు వీరికి వెన్నంటే ఉంటారు ఇలాంటి యూత్ అసోసియేషన్ వారిని మనం అందరం ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎలగందుల సరూప శ్రీహరి పిట్టల శ్వేత రమేష్ మాజీ వార్డు సభ్యులు బలబత్తుల శ్రీకాంత్, సాయినాథ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కందారపు రాజేష్, యూత్ సభ్యులు బోరల గోపి ఆకుల సురేష్, తుమ్మ రాజేష్, సురోజ్ శ్రీనాథ్ ,వేముల వెంకటేష్ ,గుత్తికొండ శ్రీధర్, గుండా జగదీష్, నూకాల సునీల్, భరత్ ,అనిల్, రంజిత్, ఓజ్జపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 16న శ్రీ ఏక చక్రేశ్వర స్వామి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**-బోధన్ శివాలయంలో శివునికి పాలాభిషేకం**

**-ఘనంగా పూజలు నిర్వహించును**

న్యూస్,బోధన్ మండలం.జనవరి13 :





బోధన్ శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ఈనెల 16 నుండి 18 వరకు శ్రీ ఏక చక్రేశ్వర స్వామి వారి 67వ ఆవిర్భావ దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి రాములు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈనెల 18న స్వామివారి జన్మదినం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. చేపట్టే కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే సరిపోతుంది

**-కామారెడ్డి ఏఎస్ పి చైతన్య రెడ్డి**

కామారెడ్డి ,జనవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి సూచించారు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం "అరైవ్- అలైవ్ " కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకు గురై విలువైన ప్రాణాలు పోగొట్టుకోవద్దని, ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ ను తప్పక పాటించాలన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన వారి వివరాలను తెలియజేస్తూ, ఆ కుటుంబాలు పడుతున్న కష్టాల గురించి ఈ సందర్భంగా ఆమె వివరించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, ఎస్ ఐ ఆంజనేయులు ఆంజనేయులు, గ్రామ సర్పంచ్ వాణి శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గడ్డమీద ప్రసాద్ రెడ్డి ఎన్నిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 13



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గడ్డమీది ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు మంగళవారం రోజున రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు ఎన్నికల అధికారులుగా లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి, లింగారెడ్డి గారి భరత్ రెడ్డి వ్యవహరించారు ఈ ఎన్నికలలో మొత్తం 107 ఓట్లు పోలవగా అందులో రెండు ఓట్లు చల్లనివిగా కావడంతో మిగతా 105 ఓట్లలో 62 ఓట్లు గడ్డ మీది ప్రసాద్ రెడ్డికి రాగా ప్రత్యర్థి కామెడీ సంజీవరెడ్డి కి 43 వచ్చాయి ఎలక్షల అధికారులు గడ్డమీది ప్రసాద్ రెడ్డి గెలుపొందినట్లు ప్రకటించారు ఉపాధ్యక్షులు ముత్యాల సంజీవరెడ్డి, చందుపట్ల అశోక్ రెడ్డి, కోశాధికారి లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్కిరెడ్డి మహేశ్వర్ రెడ్డి తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం తోడ్పడుతానని తనకు సంఘ సభ్యులు సహకరించాలని తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు

## ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో జీవితాన్ని గెలవాలి:

-అడిషనల్ ఎస్పీ మహేందర్



పాపన్నపేట, ప్రతినిధిజనవరి13(తెలంగాణ పత్రిక):



ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో జీవితాన్ని గెలవాలని మెదక్ అడిషనల్ ఎస్పీ మహెందర్ పిలుపు నిచ్చారు. మండల వరిధిలోని మిన్పూర్లో మంగళవారం ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు కబడ్డీ గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థి జీవితంలో ఆటలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తి క్రీడల్లో గెలుపోట ములను స్ఫూర్తిగా తీసుకొని, జీవితంలో తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కోరారు. గెలిచినా, ఓడినా లక్ష్యాన్ని చేరే వరకు పట్టు వీడొద్దని తెలిపారు.మిన్పూర్ లాంటి చిన్న గ్రామం నుండి వలువురు యువకులు, విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనడం అభినంద నీయమన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సృజన, యేసురత్నం, ఉపసర్పంచ్ కిరణ్,ప్రభాకర్ రెడ్డి, ఐజేయు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్,పాపన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బట్టు మోహన్ రాజు,టీచర్ దేవయ్య, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి కుబేరుడు, బీస గోపాల్,బాబర్,గోపాల్, కుర్తివాడ సర్పంచ్ శ్రీధర్, పీఇటిలు పాషా, బుజ్జి,నర్సింలు,వార్డు మెంబర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## పేరుకే పెద్ద కాలువ కానీ నిజానికి పేద కాలువ

పంటకు నీరు విడుదల చేయాలని అధికారులకు వినతి పత్రం అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 13





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని సింగసముద్రం పెద్ద కాలువ ఆయకట్టు కింద ఉన్న రైతులు వేసవి పంట సాగు కోసం నీటి విడుదల చేయాలని అధికారులకు వినతి పత్రం అందజేశారు, పెద్ద కాలువ కింద ఉన్న దాదాపు 2000 నుంచి 3000 ఎకరాలకు నీటి విడుదల చేయాలని ఇప్పటికే కొంతమంది రైతులు దుక్కులు దున్నారని నీరు అందక ఎండిపోతున్నాయని పూర్తిస్థాయిలో ఎగువ మానేరులో నీరు ఉన్నప్పటికీ పెద్ద కాలువ కింద ఉన్న రైతులకు పంట పొలాలకు నీరు అందుతా లేదని ఇరిగేషన్ అధికారులు పంట సాగు కొరకు నీరు అందేలా చూడాలని వినతిపత్రం అందజేశారు.
పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్న గంభీరావుపేట పెద్ద కాల్వ కింద ఉన్న రైతులకు నిరాశమే జూన్ లో పూర్తిస్థాయి ఎగువ మానేరు పూర్తిస్థాయిలో నీరు ఉన్నప్పటికీ పెద్ద కాల్వ కింద ఉన్న దాదాపు రెండు మూడు వేల ఎకరాలకు ఇప్పటివరకు నీరు అందక దుండిన దుక్కులు ఎండి పోతున్నాయ జనవరి 10 తారీకు దాటిన నీళ్లు లేక రైతన్నలు లేటుగా బోరు బావుల దగ్గర నారు పోశారు అప్పర్ మానేరు పెద్ద కాలువ కింద గత ప్రభుత్వం పూర్తిస్థాయిలో పంటలు ఎండిపోకుండా నీరు అందించినప్పటికీ ఇప్పుడు మాత్రం రైతులకు నీరు అందక సాగు ముందుకు సాగక నీటి కోసం ఎదురుచూస్తున్నారు పెద్ద కాల్వఎగువ మానేరు నీరు ఎక్కువైనప్పుడు దాని గుండా పెద్ద కాలువ గుండా గంభీరావుపేట పొన్నాలపల్లి లక్ష్మం పూర్ గ్రామాలతో పాటు ఎల్లారెడ్డిపేట వరకు ఈ కాలువ ద్వారా పంట పొలాలకు నీరు అందుతుంది, ఇప్పటికైనా అధికారులు గానీ రాజకీయ నాయకులు గానీ ఆలోచించి కాల్వ ద్వారా పంట పొలాలకు మీరు అందేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు

**వెంకటాద్రి చెరువు నీటి విడుదల కోసం రైతుల ఎదురుచూపులు...**

గంభీరావుపేట మండలంలోని వెంకటాద్రి చెరువు కింద ఆయకట్టు నీటి విడుదల కొరకు రైతన్నలు ఎదురుచూస్తున్నారు చెరువు పూర్తిస్థాయిలో నీరు నిండినప్పటికీ నీటి విడుదల ఆలస్యం కావడంతో రైతన్నలు పంట పొలాలకు నీరు ఎప్పుడు వదులుతారు అని ఎదురుచూస్తున్నారు జనవరి 13వ తారీకు అయిపోతున్న నీటి విడుదల ఆలస్యం కావడంతో రైతన్నలు ఎప్పుడు వదులుతారోనని ఎదురుచూస్తున్నారు.

# ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొనడంతో యువతి మృతి

సంగారెడ్డి జనవరి 13 తెలంగాణ పత్రిక ప్రతినిధి....





రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి నుండి నారాయణఖేడ్ వెళు న్న తెలంగాణ గవర్నమెంట్ బస్సు వైకుంటపురం సమీపంలో బస్సు ఫ్లెక్సీలను తరలించే ఆటో ను వెనుక నుండి ఢీకొన్న ఘటనలో జరిగిన ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న బాలిక పూజా మృతి చెందడంతో పాటు ఏడుగురు ప్రయాణికులు గాయపడిన సంఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన పూజ. బాసరలోని ఐ ఐ ఐ మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న పూజ (17) ఈ ఘటనలో తీవ్ర గాయపడి ఆసుపత్రికి తరలించే సమయంలో చనిపోయిన సమాచారం తెలుసుకొని మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన ఏడుగురు ప్రయాణికులకు మెరుగైన వైద్యాన్ని అందించవలసిందిగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. ఈ ఘటనలో నిషిత అనే ప్రయాణికురాలు చెయ్యి విరిగిపోవడం ఆమెకు మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగినదని మంత్రికి వైద్యశాఖ అధికారి వెల్లడించారు. స్వల్పంగా గాయపడిన ఇతర ప్రయాణికులకు చికిత్స అందించాలని అండగా నిలవాలని మంత్రి ఆదేశించారు.

# సంక్రాంతి భోగిపండుగ విశిష్టత

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,జనవరి 13,(తెలంగాణ పత్రిక ప్రతినిది)



మనకు వచ్చే అనేక పండు గలలో 'భోగిపండుగ'ను చాలా విశేషంగా చేసుకుంటాం. భోగం అనుభవించుట అంటే సుఖం అనుభవించుట అని అర్థం. ఈ భోగి పండుగ బాహ్యంలోచూస్తే శరీర పోషణార్థం కావలసినటు వంటిపంటని,సుఖంఅనుభవిం చడానికి కావలసినటువంటి ధనాన్ని చేకూర్చేటటువంటి రో జు గనుక దానికి భోగిపండుగ అని పేరు. ఈ 'భోగి పండుగ' వచ్చే సమయానికివ్యవసాయ దారులు పంటలు కోతలుకోస్తా రు. ఆ పంట అంతా ఇంటికి వ స్తుంది. ఆ ఇంటికి వచ్చిన పం ట జాగ్రత్తగా ధ్యాన్యాగారంలో నిలవ చేసి మళ్ళీ పంట వచ్చే పర్యంతము కూడా వాళ్ళ కుటుంబ సభ్యులు అందరూ సంతోషంగా ఆ ఆహారాన్ని తింటూ జీవితాన్ని గడుపు తారు. అలాగే కొంత పంటని విక్రయించిన కారణం చేత లభించినటువంటి ధనంతో సుఖాలను అనుభవిస్తారు. భోగిపండుగ అని పిలవడానికి కారణం ఏమిటంటే మనిషి బాహ్యమునందు సుఖపడ డానికి కావలసినటువంటి ధా న్యం అంతా వచ్చేటటు వంటి కాలం. ఉత్తరాయణ పుణ్య కాలానికి ప్రారంభ సూచనగా ఉండే భోగి పండుగ బాహ్యం లో ఆరోగ్యాన్ని కూడా ఇచ్చేట టు వంటి ఆ కాలం ప్రారంభం అవడానికిసంకేతం.ఇదిబాహ్య మునందు భోగి. ఆంతరముగా విచారణ చేస్తే భోగి పండుగకు ఉన్న విశేషం చాలా చాలా గొప్పది. దక్షిణాయన పుణ్య కాలం యొక్క చిట్టచివరి రోజు ఏదైతే ఉందో, మకర సంక్రాం తికి ముందు ఉండే రోజు భోగి పండుగ. ఈ తిథినాడు భోగి పండుగ రావాలి అనే నిర్ణయం ఉండదు.మనిషి ఆంతరముగా భోగం అనుభవించడానికి కావ లసినటువంటి స్థితిని పొందు తాడు. విడుదలయే మోక్షము. అటువంటి మోక్షాన్ని పొందడ మే జీవితంలో నిజమైన భోగి. అటు ఆధ్యాత్మికంగా భగవం తుని అనుగ్రహాన్ని సంపాదిం చుకోవడానికి కావలసిన కాలం అయి ఉండడం ఒక ఎత్తు.లౌకి కమైన కోరికలకు దూరంగా ఉండి ఆంతరము నందు భగ వంతుడి దగ్గరగా ఈశ్వరకాలం పెంచుకుంటాం అని చెప్పడాని కి సూచనగా భోగిమంట అని వేస్తారు. అందులోకట్టెలు,ఆవు పేడతో చేసిన పిడకలు వేస్తా రు. అంటే దాని అర్థం లౌకిక కామాన్ని కాల్చేసి ఈశ్వర కా మాన్నిపెంపొందించుకునేప్రయ త్నం చేస్తాం అని. బాహ్యంలో పరమేశ్వరుడు ఇచ్చినటువం టి సంపత్తిని పరమేశ్వర ప్రసా దంగా అనుభవిస్తాం. ఆ భోగి లౌకిక కామన కాలిపోయిఈశ్వ ర కామన ఒక్కటే మిగిలిపోతే ఆ ఈశ్వర కామమే నిరతిశయ భక్తిగా మారితే ఆ భక్తివ లన చేసిన కర్మాచరణం చేత చిత్తశుద్ధి చేత పాత్రత కలిగితే పాత్రత వలన జ్ఞానము కలిగి తే జ్ఞానము వలన భోగి. భోగి అంటే ఈశ్వరునితో భోగించు ట.అనగామోక్షసిద్ధికలుగుతుం ది.దక్షిణాయనంలోచేసిన ఉ పాసనకి సిద్ధిని ప్రకటనం చేసే టటువంటి రోజుగా చెప్పబడే విశేషమైన తిథి గనుక దానికి ప్రత్యేకంగా ఒక తిథి నిర్ణయం చేయరు. దక్షిణాయనానికి చిట్టచివరి రోజు ఏది ఉంటుం దో అదే మనకి భోగి పండుగగా నిర్ణయింపబడి ఉంటుంది. ఈ భోగిపండుగ నాటికి అమ్మవా రి అనుగ్రహం రేగు పండులోకి ప్రవేశిస్తుంది. అందుకే చిన్న పిల్లలకి జాతకరీత్యా ఏమైనా ఇబ్బందులుఉంటేతొలగించడా నికి వాళ్ళు కూర్చుని పెద్ద పెద్ద యజ్ఞయాగాదులు నిర్వహించ లేరు గనుక చిల్లర పైసలు, బం తిపూలు, రేగుపండ్లు, చెరకు ముక్కలు, కొబ్బరి ముక్కలు కలిపి పెద్దవాళ్ళు పిల్లలను కూర్చోబెట్టి వాళ్ళ మీదనుంచి ఈ పదార్థాలను విడిచిపెడ తా రు. ఈ పదార్థాలు వాళ్ళ తల మీంచి క్రిందకు పడిపోతే భోగి పీడ తొలగిపోయి వాళ్ళు సం తోషంగా జీవితం గడపడానికి ఏ అనారోగ్యము ప్రతిబంధ కంగా వచ్చే అవకాశం ఉంటుందో అటువంటి అవకాశం తొలగిపో యి వాళ్ళు ఉత్తరోత్తర జీవితం లో సంతోషంగా ఉండడానికి కావలసినటువంటి వ్యవస్థ ఏర్పడుతుంది. అందుకే భోగి పీడ తొలగించుకునే టటువం టి అద్భుతమైనటువంటి రోజు భోగిపండుగ.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి జనవరి 13 తెలంగాణ పత్రిక ప్రతినిధి....



సింగూర్ జలాశయం నుంచి నీటి విడుదల కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రౌండ్ వాటర్ నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ మేరకు నారాయణఖేడ్ ప్రాంతంలో ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు, జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 1 నుంచి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. బోర్వెల్ పంప్సెట్ల పూర్తి వివరాలు సేకరించి, మరమ్మతులకు అవసరమైన బోర్లను వెంటనే రిపేర్లు చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా నారాయణఖేడ్ ప్రాంతంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖలు సంయుక్తంగా జాయింట్ ఇన్స్పెక్షన్లు నిర్వహించి సమస్యలు తలెత్తకముందే పరిష్కరించాలని స్పష్టం చేశారు.

**క్రీడా సదుపాయాలపై సమీక్ష :**

అంతకు ముందు యువజన సంక్షేమ ఊ క్రీడల శాఖ, ఈఈ పీఆర్, వైద్య శాఖ అధికారులతో క్రీడా సదుపాయాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి పట్టణంలోని స్విమ్మింగ్ పూల్ మరమ్మతులను వేగవంతంగా పూర్తి చేసి, నైపుణ్యం గల సిబ్బందిని నియమించి ఏడాది పొడవునా నిర్వహణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ స్టేడియంలోని జిమ్లో పాడైన క్రీడా పరికరాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, స్టేడియం మరమ్మతుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక సమర్పించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మెడికల్ కళాశాలలో సీఎస్ఆర్ ఫ్రెండ్స్ సహకారంతో చేపట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు.

**అంగన్వాడీ కేంద్రాల విద్యుదీకరణ, మరమ్మతులు**

అంగన్వాడీ కేంద్రాల విద్యుదీకరణ, చిన్న మరమ్మతులపై ఏపీఎల్బీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూ ఓ), విద్యుత్ శాఖ ఎస్ఈ, సీపీఓ, ఈఈ పీఆర్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సదుపాయం లేని అంగన్వాడీ కేంద్రాలకు వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని, భవనాల్లో అవసరమైన చిన్న మరమ్మతులు పూర్తి చేసి పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

**సదరన్ క్యాంపులు, పరీక్షలపై సూచనలు:**

సదరన్ క్యాంపుల్లో పరీక్షలు పూర్తయిన వారికి కార్డులు ఆలస్యం లేకుండా ఆన్లైన్లో అప్లోడ్ చేసి అందించాలని, ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో సదరన్ క్యాంపు పరీక్షలకు వచ్చే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ పాండు, జడ్పి సీఈవో జానకి రెడ్డి, యువజన సంక్షేమ క్రీడా శాఖల అధికారి అఖిలేష్ రెడ్డి, ఎస్ ఈ మిషన్ భగీరథ రఘువీర్, ఈఈ మిషన్ భగీరథ పషా, ఇరిగేషన్ ఎస్పీ భీమ్, ఈఈ పి ఆర్ యుగంధర్, డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డిడి గ్రౌండ్ వాటర్ మోహన్, ఎలక్ట్రిసిటీ ఎడి లావణ్య, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి

-రుద్రూర్ సిఐ కృష్ణ.

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 13.




కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు కోటగిరి ఎస్సై సునీల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మహోత్సవ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా యువకులకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా రుద్రూర్ సీఐ కృష్ణ మాట్లాడుతూ ..... వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని యువకులకు గ్రామస్తులకు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపరాదని సూచించారు. వాహనదారులు వాహనం నడిపేటప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. వాహనం నడిపే యువకులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అనంతరం రోడ్డు భద్రతపై నియమ నిబంధనలను చదివి వినిపిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి సర్పంచ్ బర్ల మధుకర్ ఎస్ఐ సునీల్ పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీ ఈవో ముజాఫర్ బేగ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.